




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

బుధవారం 11, ఫిబ్రవరి 2026


# సిపిఐకే మొగ్గు చూపుతున్న ఓటర్లు

- అగ్రస్థానాల్లో సొంతం కానున్న డివిజన్లు
- ప్రత్యర్థుల్లో అంతర్మధనం
- సత్ఫలితాల దిశగా కూనంనేని నేతృత్వం, సాబీర్ పాషా సారధ్యం
- సిపిఐకి 30-35, కాంగ్రెస్కు 18-22 డివిజన్లు దక్కే చాన్స్
- గూడెం కార్పోరేషన్ పై ఎగరనున్న ఎర్రజెండా

2 లో..



కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్) - గూడెం కార్పోరేషన్ ఎన్నికలో ఓటర్లు సిపిఐ వైపు మొగ్గు చూపుతున్నట్లు సుస్పష్టంగా కనిపిస్తోంది. స్థానిక శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు కృషితో నూతన కార్పోరేషన్గా ఆవిర్భవించడంతో ఇక్కడ ఎన్నికల సందడి జోరుగా ఉంది. కొత్తగూడెం, పాల్వంచ, సుజాతనగర్లోని కొంతభాగం కలిపి కార్పోరేషన్గా అవతరించింది. పాతికేళ్లుగా పాల్వంచలో మున్సిపాలిటీ ఎన్నికలు జరగలేదు. ఇప్పుడు కార్పోరేషన్ కావడంతో అక్కడ ఎన్నికలు జరుగుతుండటంతో పండుగ వాతావరణం ఏర్పడింది. కార్పోరేషన్ తీసుకొచ్చేందుకు తీవ్ర కృషి చేసిన సిపిఐ కి ఓటు వేసేందుకు ఓటర్లు ఆసక్తిగా ఉన్నారు. దీంతో కార్పోరేషన్ పరిధిలోని 60 డివిజన్లలో సిపిఐ అగ్రస్థానాలను కైవసం చేసుకుని నూతన కార్పోరేషన్పై ఎర్రజెండా ఎగురవేయనుంది.ఈ 26 నెలల కూనంనేని పాలనలో కొత్తగూడెం నియోజకవర్గం దినదినాభివృద్ధి చెందింది. దేశంలోనే ప్రతిష్టాత్మకమైన ఎర్త్ యూనివర్సిటీ పాల్వంచ ప్రాంతంలో ఏర్పాటు చేశారు. ఈ యూనివర్సిటీలో చదువుకునేందుకు దేశ విదేశాల నుండి విద్యార్థులు ఇక్కడికి చేరుకోనున్నారు.

## ఇప్పటికీ ఫోన్ ట్యాపింగ్ జరుగుతోంది..

బాధ్యులపై ఉక్కుపాదం తప్పదు!



2 లో..

ఖమ్మం, ఫిబ్రవరి 10 సూర్య(మేజర్ న్యూస్)
2024 మార్చి నుండి ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్ల బకాయిలు సత్వరం చెల్లించాలనే డిమాండ్ తో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్టిపిఏటి) ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈనెల 16 నుండి రిలేనిరాహారదీక్షలు చేస్తున్నట్లు జిల్లా శాఖ అధ్యక్షులు పరిశపుల్లయ్య తెలిపారు.మంగళవారం నాడు కృషిభవన్ లో జరిగిన ఎస్టిపిఏటి జిల్లా ఆఫీస్ బేరర్స్ మరియు ముఖ్యకార్యకర్తల సమావేశానికి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య అధ్యక్షత వహించి మాట్లాడారు.ఈనెల 12 జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయ సార్వత్రిక సమ్మెకు సంఘం మద్దతు ఇస్తున్నామని జిల్లా అధ్యక్షులు తెలిపారు.పెన్షను బకాయిలు తీసుకోకుండా నే పలువురు పెన్షనర్లు తనువు చాలించారని, అయినా పెన్షనర్ల సమస్యల పట్ల ప్రభుత్వ వైఖరిలో మార్పురాకపోవటం శోచనీయమని, గత్యంతరం లేని పరిస్థితుల్లో పెన్షనర్లు ఉద్యమ బాట పడుతున్నారని జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య తెలిపారు.

## 16 నుండి పెన్షనర్ల రిలే నిరాహార దీక్షలు

-జాతీయ సార్వత్రిక సమ్మెకు మద్దతు
-ఎస్టిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య

2 లో..




## మునిసిపల్ పోలింగ్ కు పటిష్ట ఏర్పాట్లు



- ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్,
- సీసీ కెమెరాలతో పర్యవేక్షణ
- అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు
- సత్తుపల్లి, కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, స్ట్రాంగ్ రూం,
- కౌంటింగ్ కేంద్రాలను తనిఖీ చేసి, ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



2 లో..

# సిపిఐకే మొగ్గు చూపుతున్న ఓటర్లు



భూగర్భ, గోళ శాస్త్రానికి సంబంధించి అన్ని రకాల పరిశోధనలకు కొత్తగూడెం నియోజకవర్గం కేంద్రం కానుంది. ఈ యూనివర్సిటీ ఏర్పాటుతో ప్రపంచ వ్యాప్తంగా కొత్తగూడెం పేరు మార్మోగింది. పాల్వంచ కేంద్రంగా 800 మెగావాట్ల రెండు విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు మార్గం సుగుమమైంది. దీంతో మరోసారి రాష్ట్రంతో పాటు దేశానికి విద్యుత్ సరఫరా చేసేందుకు అవకాశం లభిస్తుండగా, యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు మెరుగువడనున్నాయి. హైదరాబాద్, సికింద్రాబాద్ తర్వాత అతిపెద్ద కార్పోరేషన్ కొత్తగూడెం కార్పోరేషన్ మారనుంది. దీంతో పెద్ద ఎత్తున నిధురు రానున్నాయి. పారిశ్రామిక వేత్తలు సైతం భారీ పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు మొగ్గు చూపుతుంటారు. తద్వారా ఉపాధి అవకాశాలు పెరగడమే కాకుండా ప్రజలుఆర్థిక పరిపుష్టి సాధించనుండటంతో తలసరి ఆదాయంలో మార్పులు చోటు చేసుకోనున్నాయి. విమానాశ్రయం ఏర్పాటు దాదాపు పూర్తి కావస్తోంది. కేంద్ర విమానాయాశాఖ మంత్రిత్వ శాఖ ఇక్కడ విమానాశ్రయం ఏర్పాటుకు కావాల్సిన భూ సర్వే పూర్తి చేసింది. త్వరలో ఆ కల కూడా సాకారం కానుంది. జాతీయ రహదారులు శాఖ ఆధ్వర్యంలో రూ.500 కోట్లతో రెండు ఆవుటర్ రింగ్లు త్వరలో ఏర్పాటు కానున్నాయి. ఈ నిధులను రాబట్టేందుకు కూనంనేని పదేపదే వినతులు చేయగా ఎట్టకేలకు మార్గం సుగుమమైంది. ఈ రింగ్ రోడ్లు పూర్తయితే కొత్తగూడెం, పాల్వంచ పట్టణాల్లో ట్రాఫిక్ నియంత్రణ జరగనుంది. ఇందు కోసం కూనంనేని ప్రత్యేక ప్రణాళికను రచించారు. కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు త్వరలో జరగనుంది. ఈ విద్యాలయం ఏర్పాటు ద్వారా ఇక్కడి విద్యార్థినీ విద్యార్థులకు అత్యంత నాణ్యమైన విద్య అందనుంది. కూనంనేని ఎంఎల్ఏగా గెలిచిన నాటి నుండి ఇప్పటి వరకు కోట్లా రూపాయల నిధులు తీసుకొచ్చి మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకున్నారు. మారుమూల ప్రాంతాల్లో సైతం రోడ్లు, డ్రైన్లు ఏర్పాటు చేశారు. మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించారు. ఇందుకు సంబంధించిన వనులు శరవేగంగా సాగుతున్నాయి. రాగద్వేషాలకు తావు లేకుండాఅర్హులైన పేదలకు ప్రభుత్వం పథకాలు చేరవేసేందుకు కూనంనేని చూపుతున్న చొరవ మరువలేనిది. ఇందిరమ్మ ఇళ్లు, షాదీముబారక్, కళ్యాణ లక్ష్మీ, ఆరోగ్య శ్రీ వంటి సేవలను అతి వేగంగా అందజేస్తూ గూడెం నియోజకవర్గ ప్రజల్లో చెరగని ముద్రను వేసుకుంటున్నారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్చించి మేలు చేసే కార్యక్రమాలు చేపడుతున్నారు. కార్మికు శ్రేయస్సుకు పెద్దపీఠ వేస్తూ వారి సంమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు. సంగరేణి కార్మికుల సొంతింటి కల సాకారమయ్యేందుకు ఇప్పటే ప్రభుత్వానికి పలుమార్లు వినతి పత్రాలు సమర్పించారు. కార్పోరేషన్ పరిధిలోని రామవరం ఏరియాలో సింగరేణి విశ్రాంత కార్మికులు ఉంటున్న క్వార్టర్లను సింగరేణి సంస్థ వారికే ఇచ్చేలా కృషి చేస్తున్నారు. వలు ప్రాంతాల్లో పేదలు ఉంటున్న ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకుంటున్నారు. అసెంబ్లీ సమావేశాల సాక్షిగా తనదైన శైలిలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాన్ని నొప్పించకుండా అగ్రస్థానాల్లో అవినీతి రహిత అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎలి కూనంనేని ఒప్పిస్తూ నిధులను తీసుకొచ్చి అభివృద్ధి పథంలో ఈ ప్రాంతాన్ని సిపిఐ ఎంఎల్ఏగా కూనంనేని కృషిని ఓటర్లు అభినందిస్తున్నారు. దోపిడీ, ధౌర్జన్యాలు లేని, అవినీతి, హింసకు తావులేని ప్రశాంత వాతావరణంలో నియోజకవర్గం పరిడమిల్లుతుండటంతో ఈ కార్పోరేషన్ ఎన్నికల్లో సిపిఐకి ఓటు వేస్తే మరింత మేలు జరుగుతుందనే భావనలో ఓటర్లు ఉన్నారు. దీంతో నేడు జరిగే కార్పోరేషన్ ఎన్నికల్లో పెద్ద ఎత్తున సిపిఐకి ఓట్లు వడనున్నట్లు రాజకీయ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. నేతృత్వం, జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా సారధ్యంలో కార్పోరేషన్ ఎన్నికల్లో సిపిఐ అగ్రస్థానాలను కైవసం చేసుకోనుంది. 60 డివిజన్ల వ్యాప్తంగా ఒంటరి పోరుకు దిగిన కమ్యూనిస్టు పార్టీ తనదైన శైలిలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచారంలో ప్రజల నుండి అందిన ఆదరణ సిపిఐ శ్రేణుల్లో రెట్టింపు ఉత్సాహాన్ని ఇచ్చింది. కార్పోరేషన్ వ్యాప్తంగా 33 నుండి 35 స్థానాలను కైవసం చేసుకునే అవకాశాలు ఉన్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు. మేయర్ పీఠం దక్కాలంటే సిపిఐ 31 స్థానాల్లో సత్తా చాటాల్సి ఉంది. కానీ అంతకంటే అధిక స్థానాలు దక్కనుండటంతో మేయర్, డిప్యూటీ మేయర్ స్థానాలు సిపిఐనే వరించనున్నాయి.

**ప్రత్యర్థుల్లో అంతర్మదనం : సిపిఐకి అందుతున్న ప్రజాదరణను చూసి ప్రత్యర్థులు అంతర్మధనంలో వడ్డారు. ఈ ఆవేదన**

అధికార కాంగ్రెస్ పార్టీలో మరింత ఎక్కువగా ఉంది. కార్పోరేషన్ ఎన్నికల పొత్తుల వ్యవహారంలో ఆఖరి నిమిషం వరకు సీట్ల సర్దుబాటు జరుగుతుందనుకున్నా సంఖ్యా పరమైన బేదాభిప్రాయాలు తలెత్తడంతో సిపిఐ నాయకులు, కార్యకర్తల అభీష్టం మేరకు కూనంనేని చిరస్మరణీయమైన నిర్ణయాన్ని తీసుకోగా, జిల్లా కార్యదర్శి సిపిఐ అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. దీంతో రసవత్తర పోరు మొదలైంది. ఇక్కడ ప్రధానంగా సిపిఐ, కాంగ్రెస్ మధ్య తీవ్ర పోటీ నెలకొంది. గత గ్రామ పంచాయితీ ఎన్నికల్లో సైతం ఇదే కథ చోటు చేసుకోవడంతో సిపిఐ మేజర్ గ్రామ పంచాయితీలను కైవసం చేసుకుని కాంగ్రెస్ కంటే అధిక శాతం ఓట్లను రాబట్ట గలిగింది. ఇప్పుడు కూడా సేమ్ సీన్ రిపీట్ కానుంది. సిపిఐకి అందిన ప్రజాదరణకు ప్రత్యర్థులకు బైర్లు కమ్మడంతో మంత్రి పదేపదే ఇక్కడికి వచ్చి పరువు దక్కించుకునేందుకు పాకులాడుతున్నారు. ఎంపి రామ సహాయం రాఘురామిరెడ్డి సైతం ఇక్కడే మకాం వేసి గ్రామ పంచాయితీ ఎన్నికల్లో పోగొట్టుకున్న ప్రతిష్టను దక్కించుకునేందుకు పావులు కదువుతున్నారు. ప్రధానంగా సిపిఐ 30 నుండి 35 స్థానాలు దక్కించుకునే అవకాశం ఉండగా, కాంగ్రెస్ 18 నుండి 22, బిఆర్ఎస్ 6 నుండి 8 డివిజన్లలో నెగ్గే అవకాశం ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కూనంనేని నేతృత్వం, సాబీర్ పాషా సారధ్యం ఈ ఎన్నికల్లో సత్ఫలితాలు ఇవ్వనుండగా, కార్పోరేషన్ పై ఎర్రజెండా ఎగరడం ఖాయంగా కనిపిస్తోంది.

# ఇప్పటికీ ఫోన్ ట్యాపింగ్ జరుగుతోంది..



ఖమ్మం : రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలోనే కాకుండా ప్రస్తుతం కూడా రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ కొనసాగుతోందని, దీనిపై ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా ఉందని వెల్లడించారు. మంగళవారం ఖమ్మంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ట్యాపింగ్ కోసం ఎక్కడెక్కడ ఎక్విప్‌మెంట్ (పరికరాలు) అమర్చారో ప్రభుత్వం ఇప్పటికే ఆరా తీస్తోందని, విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**ప్రజాస్వామ్య స్వేచ్ఛకు భంగం కలిగిస్తే వదిలిపెట్టం**

"ఫోన్ ట్యాపింగ్ జరిగిందని, జరుగుతోందని అనేక మంది గగ్గోలు పెడుతున్నారు.. ఇది అక్షరాలా నిజం. ఇప్పుడు కూడా కొందరు ఈ అక్రమాలకు పాల్పడుతున్నారు. దీనిపై ప్రభుత్వం ఎంక్వయిరీ చేస్తోంది. ఎవరు సూత్రధారులు? ఎక్కడెక్కడ పరికరాలు పెట్టారు? అనేది బయటకు తీస్తాం. చట్టం తన పని తాను చేసుకుపోతుంది" అని మంత్రి స్పష్టం చేశారు. ఉద్యోగులను ఓట్లు అడగడంలో తప్పేముందని, తన పార్టీ తరపున తాను అడిగానని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

**అభివృద్ధికి పెద్ద పీట...**

గత ప్రభుత్వ తీరుపై పొంగులేటి తీవ్ర స్థాయిలో నిప్పులు చెరిగారు. "కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే నాటికి ధనిక తెలంగాణను రూ. 8.19 లక్షల కోట్ల అప్పుల్లో ముంచారు. నెలకు రూ. 6,300 కోట్లు కేవలం అప్పులకే కడుతూ కూడా సంక్షేమాన్ని ఆపలేదు. గత దొరల పాలనలో పేదలను విస్మరించారు. 62 వేల డబుల్ బెడ్ రూంలను మొండిగోడలుగా మిగిల్చారు. కానీ మేం 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. 'వరి వేస్తే ఉరి' అన్న కాలం పోయి, ఇప్పుడు వడ్లకు బోనస్ ఇస్తున్నాం. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం" అని వివరించారు. మాజీ మంత్రుల అసభ్య పదజాలానికి ప్రజలు ఓటు ద్వారానే తగిన గుణపాఠం చెబుతారని ఆయన పేర్కొన్నారు.

# 16 నుండి పెన్షనర్ల రిలే నిరాహార దీక్షలు

రెండు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు హెల్త్ కార్డులకోసం ఎదురు చూస్తున్నారని, లక్షలాదిమంది ఉద్యోగ, పెన్షనర్లు ఎదురు చూస్తున్న పిఆర్సి గడువు తీరినా ప్రభుత్వం స్పందించటం లేదని, డిఏ బకాయిల చెల్లింపులు సంవత్సరాల తరబడి సాగతీయడంవల్ల పెన్షనర్ల వేదన చెప్పనలవికాదని, ఇప్పటికైనా పెన్షనర్ల డిఏ బకాయిలు నగదుపూర్వకంగా ఒకేవిడతలో చెల్లించాలని ఎస్జిపిఏటి కోరుతున్నదని జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య తెలిపారు.సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు పెదమళ్ళసత్యనారాయణ, కొలికొండ శరత్ బాబు, శ్యాంసుందర్, మహిళా కార్యదర్శులు బోజెడ్లకృష్ణకుమారి, తాడిఅంజలి, బెల్లం రాధాకృష్ణ మూర్తి,ప్రసాదరావు, కనపర్తినాగప్రసాద్,వీరభద్రరావు, చీదిరాల వెంకటేశ్వర్లు, వై రామకృష్ణ, వెంకట్రామనర్సయ్య, రామారావు, ఏవిసాగర్, యంఉషారాణి, హమీద్, జయరాం తదితరులు పాల్గొన్నారు.

# మునిసిపల్ పోలింగ్ కు పటిష్ట ఏర్పాట్లు.



**ఖమ్మం, సూర్య(మేజర్ న్యూస్)**

జిల్లాలో ఐదు మున్సిపాలిటీ లలో పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాటు చేశామని, ప్రజలు ఎటువంటి ఒత్తిళ్లు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఫిబ్రవరి 11 బుధవారం న నిర్వహించే మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా సత్తుపల్లి మున్సిపాలిటీకి జ్యోతి నిలయం నందు, కల్లూరు మున్సిపాలిటీకి కల్లూరు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నందు ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలతో పాటు రిసెప్షన్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం తనిఖీ చేశారు.

డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ లో వినియోగించే ఎన్నికల సామాగ్రిని పరిశీలించి, పోలింగ్ సిబ్బందితో కలెక్టర్ మాట్లాడారు. ఓటర్ లకు బ్యాలెట్ పేపర్స్ ఇవ్వడం, పివో డైరీ నింపడం, అన్ని ఫార్మ్స్ ఎలా నింపాలి, ఏజెంట్స్ సిగ్నేచర్ ఎక్కడ తీసుకోవాలి, పోలింగ్ పూర్తి అయిన తర్వాత బ్యాలెట్ బాక్స్ సీలింగ్, స్ట్రాంగ్ రూం కు తరలింపు తదితర అంశాల మీద పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల విధులు నిర్వహించే వారికి ఏర్పాటు చేసిన చోటనే బస చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలను విజవంతంగా పూర్తి చేసిన స్ఫూర్తితో జిల్లాలో పురపాలక ఎన్నికలను పకడ్బందీ చర్యలతో ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా నిర్వహిస్తామని వెల్లడించారు. ఫిబ్రవరి 11 బుధవారం జిల్లా పరిధిలో ఏదులాపురం, వైరా, మధిర, కల్లూరు, సత్తుపల్లి మున్సిపాలిటీ లలో వార్డు మెంబర్ స్థానాలకు పోలింగ్ జరుగుతుందని అన్నారు. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమై సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, ఫిబ్రవరి 13న కౌంటింగ్ నిర్వహించి ఫలితాలను వెల్లడిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, తహసీల్దారు లక్ష్మి, ఎంపీడీవో చంద్రశేఖర్, మున్సిపల్ కమీషనర్లు నరసింహ, రామదుర్గారెడ్డి సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# అశ్వారావుపేట సేవలో 30ఏళ్లు

**-అశ్వారావుపేట అభివృద్ధికై ఆయన డైరీలో ఎన్నో ప్రణాళికలు**
**-కష్టం వస్తే ముందు గుర్తొచ్చేది అయన గడపే**
**-నిత్యం ప్రజల మధ్యనే,ప్రజాలతోనే**
**-వందల కుటుంబాలలో జూపల్లి రమేష్ బాబు ఎన్నో అనుబంధాలు**







అశ్వారావుపేట టౌన్ సూర్య (మేజర్ న్యూస్)- అశ్వారావుపేట ప్రజలకు ఎప్పుడు కష్టం వచ్చినా జూపల్లి రమేష్ బాబు ముందుంటారు. ఎటువంటి సహాయం అవసరమైన ప్రతి కుటుంబం మా నాయకుడు ఉన్నాడు అంటూ గర్వంగా చెప్పుకునేలా రమేష్ బాబు తన సేవలను అశ్వారావుపేట ప్రజలకు అందించారు అని ప్రజలు ఆయన ప్రచార సమయంలో తిరిగిన 22వార్డుల ప్రజలు బహిరంగంగానే చెప్పుకునే మాట. అశ్వారావుపేట అభివృద్ధికై అహర్నిశలు శ్రమించారని చెప్పటంలో ఎటువంటి సందేహం లేదు. ఆయన చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, పట్టణ రూపురేఖలు మారిన తీరు ప్రజలకు కళ్ళకు కట్టినట్లుగా కనపడుతున్నాయని, ప్రతి వీధిలో ప్రచారం ముగిసిన తర్వాత ప్రజలు బహిరంగంగా మాట్లాడే విషయం.30 ఏళ్ల తన రాజకీయ ప్రస్థానంలో సొంత లాభం కోసం ఏమీ చేయకుండా ప్రజల కష్టసుఖాల కోసం, ఊరు అభివృద్ధి కోసం పాటుపడ్డారని, ఎన్నికల నేపథ్యంలో ప్రజలలో బహిర్గతం అయింది. 13వ వార్డు నుంచి జూపల్లి రమేష్ బాబు ఆరవ వార్డు నుండి వారి సతీమణి శశికళమ్మ పోటీలో ఉండగా 22 వార్డులను విజయవంతంగా గెలిపించి చైర్మన్గా శశికళమ్మ, వైస్ చైర్మన్ గా జూపల్లి రమేష్ బాబు అని శాసనసభ్యులు జారే ఆదినారాయణ ప్రకటించిన నాటినుండి ప్రజలలో ఉత్సాహం మరింత పెరిగిన వాతావరణం నెలకొంది.

**ఇప్పటికే అభివృద్ధి పనులు ప్రజల్లోకి చేరవేసిన జారే ఆదినారాయణ**

నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు, ఇండోర్ స్టేడియం, నిర్మాణం కాబోయే మున్సిపల్ భవనం, దొంతికంట ఆధునీకరణ ట్యాంక్ బండ్, డిజిటల్ లైబ్రరీ, మార్కెట్ కాంప్లెక్స్, పార్కింగ్, పబ్లిక్ టాయిలెట్స్, నిరుపేదలకు నారాయణరావు ఎస్టేట్లో భవన నిర్మాణం, సెంట్రల్ లైటింగ్, ఇలాంటి అభివృద్ధి పనులలో జారే ఆదినారాయణ తోపాటుగా రమేష్ బాబు కృషి ఎనలేనిదిగా మాట్లాడుకునే అంశం.

**అనుచరులు అభిమానుల్లో గెలుపు ధీమా**

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జూపల్లి రమేష్ బాబు అనుచరులు అభిమానులు ఆయన వ్యక్తిత్వం ప్రజాసేవ పట్ల అంకితభావం, అభివృద్ధికి జారే ఆదినారాయణతో పాటుగా రచించి, అమలుకై కృషి చేసే సంకల్పం గెలుపు తీరాల్లోకి తీసుకువెళుతుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి..

**-పోలింగ్ జరిగే ప్రాంతాల్లో ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు సెలవు..**
**-ఓటర్లు స్వేచ్ఛాయుత, ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి..**
**-జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నేడు నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికలను స్వేచ్ఛాయుతంగా, ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా వ్యాప్తంగా మొత్తం 106 వార్డులు ఉండగా, 1,85,348 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు తెలిపారు. ఇందులో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 60 వార్డులు ఉ 1,34,775 మంది ఓటర్లు, అశ్వరావుపేట మున్సిపాలిటీ పరిధిలో 22 వార్డులు ఉ 16,850 మంది ఓటర్లు, ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో 24 వార్డులు ఉ 33,723 మంది ఓటర్లు ఉన్నట్లు జిల్లా కలెక్టర్ వివరించారు.పోలింగ్ నిర్వహణ కోసం జిల్లాలో మొత్తం 90 పోలింగ్ లొకేషన్లలో 288 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటిలో 49 సున్నితమైన పోలింగ్ స్టేషన్లను గుర్తించి ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టామని, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ స్టేషన్లు లేవని చెప్పారు. అయితే, ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 4 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, ర్యాంపులు వంటి కనీస మౌలిక సదుపాయాలు కల్పించినట్లు పేర్కొన్నారు.పోలింగ్ నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామక ప్రక్రియ పూర్తయ్యిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 345 మంది ప్రిసైడింగ్ అధికారులు, 1,036 మంది ఇతర పోలింగ్ అధికారులు (రిజర్వ్‌తో కలిపి) నియమించామని చెప్పారు. అదేవిధంగా 48 మంది రిటర్నింగ్ అధికారులు, 48 మంది అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు నియమించామని, కౌంటింగ్ సిబ్బందిని ముందుగానే గుర్తించి అవసరమైన శిక్షణ అందించినట్లు వెల్లడించారు.కౌంటింగ్ నిర్వహణ కోసం జిల్లాలో మూడు కౌంటింగ్ కేంద్రాలను గుర్తించి నోటిఫై చేసినట్లు తెలిపారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌కు అనుబోస్ ఇంజినీరింగ్ కళాశాల, ఇల్లందు మున్సిపాలిటీకి సింగరేణి కమ్యూనిటీ హాల్ (24 ఏరియా), అశ్వరావుపేట మున్సిపాలిటీకి వ్యవసాయ కళాశాల, అశ్వరావుపేటలో కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆయా ప్రాంగణాల్లో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు కూడా సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు.బ్యాలట్ బాక్సులు, బ్యాలట్ పేపర్లు సహా ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ పూర్తయ్యిందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియపై పర్యవేక్షణ కోసం ఎంచుకున్న పోలింగ్ స్టేషన్లలో వెబ్‌కాస్టింగ్ సౌకర్యం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లాలో మొత్తం 31 జోనల్ అధికారులు, 8 ఫ్లయింగ్ స్క్వాడ్లు, 10 స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్ (ఎస్ఎస్‌టీలు) ఏర్పాటు చేసి నిరంతర నిఘా కొనసాగిస్తున్నామని చెప్పారు. సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ నిబంధనలు అమలులో ఉన్నాయని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నేడు పోలింగ్ జరిగే మున్సిపాలిటీ ప్రాంతాల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలు, వాణిజ్య సంస్థలకు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని ప్రతి అర్హత కలిగిన ఓటరు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో భాగస్వాములవ్వాలని ఆయన కోరారు.ఎన్నికల నిర్వహణలో ప్రజలు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, అధికార యంత్రాంగం సమన్వయంతో సహకరించి మున్సిపల్ ఎన్నికలను శాంతియుతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు తోడ్పడాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ విజ్ఞప్తి చేశారు.

## డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్) మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మంగళవారం పరిశీలించారు. ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని సింగరేణి పాఠశాల ఆవరణలో, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో చేపట్టిన ఏర్పాట్లను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా, ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియలు సజావుగా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు తదితర ఎన్నికల సామగ్రి క్రమబద్ధంగా అందేలా చూడాలని ఆదేశించారు. ప్రతి బ్యాలెట్ బండిల్‌పై సీల్, అధికారుల సంతకాలు తప్పనిసరిగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన కౌంటర్లు, ఎన్నికల సామగ్రి సరఫరా వ్యవస్థ, రిసెప్షన్ రూమ్ కార్యకలాపాలను కలెక్టర్ పరిశీలించారు. అలాగే, సిబ్బందికి తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు తదితర అన్ని మౌలిక సదుపాయాలు పకడ్బందీగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఎలాంటి లోటుపాట్లు లేదా గందరగోళానికి తావులు లేకుండా, చెక్‌లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని సామగ్రి అందిందా లేదా జాగ్రత్తగా పరిశీలించాలని కలెక్టర్ హెచ్చరించారు. సిబ్బంది నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సకాలంలో చేరేలా పర్యవేక్షించాల్సిన బాధ్యత అధికారులకు అప్పగించారు. అలాగే, పోలింగ్ సామగ్రి, ముఖ్యంగా బ్యాలెట్ పేపర్లను తరలించే సమయంలో సాయుధ పోలీసు బందోబస్తు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఏవైనా సమస్యలు తలెత్తిన సందర్భంలో వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించడానికి అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు.ఈ పరిశీలనలో సంబంధిత ఎన్నికల అధికారులు, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టాలెంట్ టెస్ట్ లో పాల్వంచ శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

పాల్వంచ ,సూర్య(మేజర్ న్యూస్)- పట్టణ పరిధి కాంట్రాక్టర్స్ కాలనీలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు మాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులతో జాతీయస్థాయిలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ (నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ లెవెల్ - 2) నందు పాల్గొని అద్భుతమైన ప్రతిభ కనబరిచి జాతీయ విజయం దుందుభి మ్రోగించారు. రూ 7వేల వరకు నగదు బహుమతులు సాధించిన 7మంది విద్యార్థులు, గోల్డ్ మెడల్, సర్టిఫికెట్ సాధించిన విద్యార్థులు 19మంది, సర్టిఫికెట్ సాధించిన విద్యార్థులు 8మంది ఉన్నారని ఇది చాలా గర్వించదగిన విషయమని పాఠశాల ప్రిన్సిపల్ రమ్య తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఏజీఎం జయప్రకాష్, హై స్కూల్ కోఆర్డినేటర్ బాబు, సి బ్యాచ్ కోఆర్డినేటర్ శేషు బాబు, ప్రిన్సిపాల్ రమ్య, డీన్ మధు, సి బ్యాచ్ ఇన్చార్జి నాగబాబు, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా టీజీవో పనిచేస్తుంది

**–టీజీవో 2026 డైరీ ని ఆవిష్కరించిన టీజీవో సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు..**





భద్రాచలం ఆర్సి సూర్యా (మేజర్ న్యూస్ )– తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టీజీవో) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 2026 ఏడాదికి సంబంధించిన టీజీవో డైరీ ఆవిష్కరణ కార్యక్రమశీ భద్రాచలం పట్టణంలో ఉన్న హరిత హోటల్లో యందు జిల్లా అధ్యక్షులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ భద్రాచలం యూనిట్ అధికారి సంగం వెంకట పుల్లయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు..డైరీ ఆవిష్కరణకు ముందుగా టి జి ఓ సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు,జిల్లా అధ్యక్షులు సంగ శీ వెంకట పుల్లయ్య చేతుల మీదగా జ్యోతి ప్రజ్వలన చేశారు.. చిన్నారు లు ప్రదర్శించిన కూచిపూడి నృత్యం బాలలు ప్రదర్శించిన తీరు అతిథులు, ఆహ్వానితులను ఎంతగానో ఆకట్టుకుంది. చిన్నారుల ప్రతిభను పట్టణ ప్రముఖులు పెద్దలు పలువురు అభినందించారు.. ఈ నేపధ్యంలో చిన్నారులకు శాలువాలు కప్పి, మెమెంటోలు అందజేసి ప్రశంసించారు.అనంతరం, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ జిల్లా అధ్యక్షులు సంగం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పర్యవేక్షణలో జిల్లాలోని అన్ని విభాగాల గెజిటెడ్ అధికారులు తమ వృత్తిపరమైన బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ, టీజీవో అసోసియేషన్కు బలమైన వెన్నుదన్నుగా నిలుస్తున్నారని ఆయన పేర్కొన్నారు.. అలాగే అసోసియేషన్ను మరింత పటిష్టంగా తీర్చిదిద్దేందుకు జిల్లా కార్యవర్గం చురుకైన పాత్ర పోషిస్తున్నదని తెలియజేశారు..హరిత హోటల్లో జరిగిన టి జీవో 2026 డైరీ ఆవిష్కరణ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షులు, టీజీఈజేఏసీ సెక్రటరీ జనరల్, డైనమిక్ లీడర్ ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ ఆర్థిక బకాయిలను ప్రభుత్వం విడతల వారీగా విడుదల చేస్తుశీ దని తెలిపారు. మెడికల్ బిల్స్, సప్లిమెంటరీ బిల్స్ను పెండింగ్ లేకుండా క్లియర్ చేస్తుశీ ద ని, అలాగే సరెండర్ లీవ్స్, గ్రాట్యుటీ, పెన్షనర్స్ బెనిఫిట్స్ వంటి అంశాలను, ప్రస్తుతం నెలకు విడుదల చేస్తున్న రూ.750 కోట్లను రూ.1500 కోట్లకు పెంచి వీలైనంత త్వరగా పూర్తిగా చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని టీజీఈజేఏసీ ద్వారా డిమాండ్ చేసినట్లు వెల్లడించారు.ఉద్యోగుల హెల్త్ కార్డు అమలుపై ప్రభుత్వం అతి త్వరలో నిర్ణయం తీసుకో తీసుకోబోతుందని అలాగే పీఆర్సీ అమలు కోసం కూడా తీవ్రంగా కృషి జరుగుతుశీ దని తెలిపారు.
డిపార్ట్మెంట్ వారిగా ఉన్న సమస్యల్లో ఇప్పటికే అనేక వాటిని పరిష్కరించినట్లు, ముఖ్యంగా చాలా కాలంగా పెండింగ్లో ఉన్న డిపార్ట్మెంటల్ ప్రమోషన్ కమిటీలను నిర్వహించి అనేక విభాగాల్లో ప్రమోషన్లు సాధించామని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో కొంత జాప్యం జరిగిందని, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే మిగిలిన సమస్యలను టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గెజిటెడ్ అధికారుల కోసం ప్రత్యేక కార్యాలయశీ, భద్రాచల దేవస్థానానికి వచ్చే అధికారుల సౌకర్యార్థం గెస్ట్ హౌస్ ఏర్పాటు చేయాలని సూచించారు. శ్రీరామనవమి, ముక్కోటి వంటి ముఖ్యమైన సందర్భాలలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చే అధికారులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. ఈ దిశగా జిల్లా కార్యవర్గం కృషి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వి. మహేష్ కార్యదర్శి నివేదికను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా టీజీవో అధ్యక్షులు సంగ శీ వెంకట పుల్లయ్య, ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొంగర వెంకటేశ్వరరావు, మోదుగు వేలాద్రి, అసోసియేట్ అధ్యక్షులు బి. దస్రు, కోశాధికారి జె. తిరుపతి, ఖమ్మం టీజీవో నాయకులు రాంబాబు, డా. విజయ్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా అధ్యక్షురాలు బి. సులోచన రాణి, కన్వీనర్ ఎం. రాణి, సెంట్రల్ అసోసియేషన్ మహిళా విభాగం అసోసియేట్ సెక్రటరీ పి. నీరజ, కార్యవర్గ సభ్యులు శేషు ప్రసాద్, జిల్లా అసోసియేషన్ ఆఫీస్ బేరర్స్ ధనియాల వెంకటేశ్వర్లు, ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లెక్చరర్ గరుడ చలం, గిరిజన సంక్షేమ శాఖ ఈఈ మధుకర్ ఫోరం అధ్యక్షులు, కార్యదర్శులు, గెజిటెడ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత



మణుగూరు ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్) – యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయన్స్ ఆధ్వర్యంలో స్థానిక మణుగూరు శ్రీ రామకృష్ణ విద్యాలయంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిశీచారు. దేశవ్యాప్తంగా బాల్య వివాహల నిర్మూలనకై అందరూ నడుం బిగించాలని బాలల యొక్క భవిష్యత్తుకు ఎంతో కీలకంగా అని, బాల్య వివాహాలు సామాజిక దురాచారమని అనాదిగా కొనసాగుతున్నటువంటి ఈ సాంఘిక దురాచారాన్ని అందరం కలిసి సమూలంగా నిర్మూలించాలని బాల్య వివాహం అనేదే లేని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కై నిరంతరం శ్రమించాలని స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాసరావు కోరారు.జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అనునిత్యం గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని బాలల పరిరక్షణ విభాగం ద్వారా బాలలకు సేవలను అందిస్తున్నట్లు తెలిపారు . చిన్న వయసులోనే వివాహం చేయడం వల్ల బాలికలకు శారీరక మానసిక ఆరోగ్య రుగ్మతలు వస్తాయని సరైన పరిపక్వత లేక పుట్టే పిల్లలు కూడా అనేక రకాల లోపాలతో పుట్టడం వల్ల జీవితాంతం మనోవేదన అనుభవించాల్సి వస్తుందని కొన్ని సందర్భాలలో మాత శిశు మరణాలు కూడా జరుగుతాయని ఈ నష్టాల వలన స్త్రీ, పురుష నిష్పత్తి కూడా గణనీయంగా పడిపోతుందని డైరెక్టర్ శృతి తెలిపారు.
ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాంప్రసాద్, ఎం ఎల్ హెచ్ పి తేజస్విని, ఏఎన్ఎం నాగజ్యోతి, ఐసిడిఎస్ టీచర్ సుమలత, ఏఐడీ సంస్థ కమ్యూనిటీ సోషల్ మొబలైజర్ నాగుల జ్యోతి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



మణుగూరు రూరల్, సూర్య(మేజర్ న్యూస్) – మణుగూరు మండలంలోని పగిడేరు గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో 80 మంది రోగులను పరీక్షించి వారికి అవసరమైన మందులను జెడ్ సి ముత్తంశెట్టి నాగేశ్వరరావు సౌజన్యంతో ఉచితంగా అందించారు.. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు విజన్ ప్రెసిడెంట్ బి. సురేష్ , లయన్ దుస్సా సమ్మయ్య , లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు సెక్రటరీ లయన్ ఎం శ్రీనివాస్, ఆర్ఎంపీ దేవదానం పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్స్ గుండాల నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్ గుండాల మండల అధ్యక్షులుగా మానాల శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా మానాల ఉపేందర్,కోశాధికారిగా తవిడిశెట్టి రాంబాబును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్స్ గుండాల మాజీ అధ్యక్షులు ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు మానాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. వాసవి క్లబ్ గ్రీన్ఫీల్డ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలతో ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మానాల నారాయణమూర్తి, మానాల వీరన్న, మానాల ప్రభాకర్, తవిడిశెట్టి నాగరాజు, గౌరిశెట్టి సత్యనారాయణ, గౌరిశెట్టి ప్రభాకర్,గౌరీశెట్టి శరత్, తాటి పల్లి సత్యం, శ్రీరంగం శ్రీనివాస్, ఐత శ్రీశైలం, అయితే నాగమల్లయ్య, అయితే పూజిత్, తాటికొండ వీరన్న, పాలడుగు భరత్. గోలి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# దుమ్ము నుండి మమ్మల్ని కాపాడండి మహాప్రభో

**కాలుష్య నివారణ చర్యలు చేపట్టాలని వినతి**



మణుగూరు రూరల్ ,సూర్య(మేజర్ న్యూస్)– పట్టణంలోని కాళీమాత ఏరియా, గాంధీ నగర్ ప్రాంతాలలో సింగరేణి సంస్థకు చెందిన బొగ్గు లారీలు జనావాస ప్రాంతాల నుండి అతివేగంగా ప్రయాణించడంతో విపరీతమైన దుమ్ము మరియు ధూళి నేరుగా ప్రజల ఇళ్లలోకి చేరుతోందని, సింగరేణి అధికారులు వెంటనే నివారణ కోసం చర్యలు చేప ట్టలని పట్టణానికి చెందిన గడ్డం రాము మంగళవారం ఎస్వో టూ జిఎం శ్రీనివాసచారికి వినతిపత్రం అందజేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ బొగ్గు రవాణా చేసే ప్రతి లారీపై తప్పనిసరిగా టార్పాలిన్ కవర్లు ఉండేలా చూడాలని, ప్రధాన రహదారిపై మరియు సి.ఎస్.పి. కాటా పరిసరాల్లో భారీ వాహ నాలను క్రమపద్ధతి లేకుండా నిలుపుదల చేయడంతో వాహనదారులు ప్రయాణి కులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మరోవైపు దుమ్ము పిల్లలు, వృద్ధులు తీవ్రమైన శ్వాసకోశ వ్యాధులకు గురవుతున్నారని పేర్కొన్నారు. జనావాసాల మధ్య వాహనాల అతివేగం ప్రాణాపాయ స్థితిని కలిగిస్తోందని వ్యక్తం చేశారు. వాహనాల వేగాన్ని కఠినంగా నియంత్రించాలని, దుమ్ము రాకుండా ప్రధాన రహదారిపై మరియు కాటా ప్రాంతాల్లో క్రమం తప్పకుండా నీటిని చల్లించాలన్నా రు. రహదారిపై వాహనాలు నిలపకుండా భారీ వాహనాల కోసం ప్రత్యేకంగా పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలని కోరారు. తమ విజ్ఞప్తి పై సింగరేణి అధికారులు సానుకూలంగా స్పందించారని రాము వెల్లడించారు.

# ఆయిల్ ఫామ్ సాగుతోనే రైతులకు ఆర్థిక అభివృద్ధి..

**–ఆయిల్ ఫామ్ క్యాలెండర్ ఆవిష్కరణలో మంత్రి తుమ్మల...**

దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) ఆయిల్ ఫామ్ సాగుతోనే రైతులకు ఆర్థికంగా అభివృద్ధి చేకూరుతుందని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు గండగులు పల్లి గ్రామంలోని ఆయన నివాసంలో మంగళవారం ఆయిఫెడ్ అధికారులతో కలిసి ఆయిల్ ఫెడ్ 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరణను నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంప్రదాయ పంటలు కంటే ఆయిల్ ఫామ్ సాగు రైతులకు లాభ సాటిగా ఉంటుందని ఎకరానికి లక్ష రూపాయలు ఆదాయం నికరంగా ఉంటుందని ఆయన రైతులకు తెలిపారు ఈ క్రమంలోనే ఆయిల్ ఫామ్ సాగు చేసుకుంటూ అధిక ఆదాయం కోసం అంతర పంటలను పండించి నికర లాభాలను అందుకోవాలని రైతులకు సూచించారు రాష్ట్రంలో ఆయిల్ ఫామ్ సాగును ఉధృతం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని ఆయిల్ ఫామ్ హాబ్ గా తీర్చిదిద్దటమే తెలంగాణ ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని అన్నారు పామాయిల్ అధికారులు రైతులకు పంటలలో మెళుకువలోను నేర్పాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పామాయిల్ రైతు సంఘం అధ్యక్షుడు ఆలపాటి రామచంద్ర ప్రసాద్, మాజీ జెడ్పిటిసి, సీనియర్ రాజకీయ నాయకులు పైడి వెంకటేశ్వరరావు, ఫామ్ ఆయిల్ ఫ్యాక్టరీ మేనేజర్ నాగబాబు, కార్తీక్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కె.వి సత్యనారాయణ, యువజన నాయకుడు కాసాని నాగప్రసాద్, స్థానిక నాయకులు కోటగిరి బుచ్చిబాబు, తదితరులు ఉన్నారు..




# తెలంగాణ ప్రభుత్వ పల్లె బడులను పరిరక్షించుకుందాం..

**-పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచుకుందాం..**

**- ప్రభుత్వ పాఠశాలను సమరక్షించుకుందాం..**

**-జిల్లా కమ్యూనిటి మొబిలైజింగ్ ఆఫీసర్- బాజోజు.ప్రవీణ్ కుమార్**





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి ఫిబ్రవరి 10ఊసింగరేణి మండల పరిధి లోని కొన్ని పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యా యులకు పాఠశాల విద్యార్థులకు విద్యనెల అభ్యసించాలని కొన్ని సూచనలు ఇచ్చారు జిల్లా కమ్యూనిటి మొబిలైజింగ్ ఆఫీసర్- బాజోజు .ప్రవీణ్ కుమార్ మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు కలిసి కొన్ని గ్రామాలలోని ప్రాథమిక పాఠశాల కొత్త తండా ప్రాథమిక పాఠశాల పేరుపల్లి అదేవిధంగా ప్రాథమిక ఉన్నత పాఠశాల గుంపెళ్ళగూడెం భవిత సింగరేణి పాఠశాలను సందర్శించి విద్యార్థుల యొక్కనాణ్యతను పరిశీలించారు.అదేవిధంగా మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా తెలుగు ఇంగ్లీషులో చదవడం రాయడం స్పష్టంగా రావాలని గణితంలో చతుర్విధ ప్రక్రియలు పూర్తిగా వచ్చి ఉండాలని ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు సూచించడం జరిగింది. అదేవిధంగా ప్రతి విద్యార్థికి పాఠశాలకు శుభ్రంగా తయారై రావాలని విద్యార్థులకు వివరించడం జరిగింది.అదేవిధంగా ఉపాధ్యాయులు తల్లితండ్రులతో కలిసి పాఠశాలని అభివృద్ధి పథంలో నడపాలని కోరడం జరిగింది.ప్రభుత్వ పాఠశాలను సంరక్షించుకోవాలని చెప్పడం జరిగింది. కొన్ని పాఠశాలల్లో ఇద్దరు ముగ్గురు విద్యార్థిని విద్యార్థులు మరియు కొన్ని గ్రామాల్లోని పాఠశాలలో ఒక్కరు ఇద్దరు మాత్రమే విద్యను అభ్యసించుచున్నారు. పాఠశాలలకు విద్య అభ్యసించడానికి రాకపోవడం ప్రధాన కారణం ఉపాధ్యాయులదే.. ఉపాధ్యాయులు సమయపాలన పాటించి పాఠశాలకు వచ్చినట్లయితే గ్రామంలోని విద్యార్థులు తప్పనిసరిగా చదువుకోటానికి రావడానికి వెనకాడరు. ఉపాధ్యాయుల యొక్క నిర్లక్ష్యమే ప్రైవేట్ పాఠశాలలకు తల్లిదండ్రులు పంపిస్తున్నారు. పాఠశాలలకు రాకపోవడం కారణం మండల జిల్లా అధికారులదే నిర్లక్ష్యం. ఇప్పటికైనా ఉదాసీన తవలు పెట్టి గ్రామాల్లో ఉన్న చదువుకునే పిల్లలను పాఠశాలలకు తీసుకువచ్చి విద్యను అభ్యసించేలా ప్రయత్నం చేయాలని జిల్లా అధికారి ఉపాధ్యాయులకు హెచ్చరికలు జారీ చేశారు. మండలంలోని ప్రతి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థుల సంఖ్య పెరగాలని సెలవుల తర్వాత జూన్లో మరింత సంఖ్య పెరిగి పిల్లల చదువు కోసం ఉపయోగపడాలని మండల ఉపాధ్యాయులకు జిల్లా అధికారి సూచనలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అజ్మీర శంకర్ బానోత్ శ్యామ్ లాల్ చాగంటి నాగేశ్వరావు హరిశ్ సమ్మయ్య దేవ్ సింగ్ లక్ పతి రమేష్ ఎంఐఎస్ మోతిలాల్ సిసిఓ విజయ్ కుమార్ సిఆర్ పి లు రాములు,పరమేష్ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో అగ్రస్థానంలో నిచ్చిన సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సాయిస్ఫూర్తి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు బిటెక్ మూడవ సంవత్సరం ఫైనల్ పరీక్షా ఫలితాలు నేడు జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ వారు ప్రకటించిన సంగతి విదితమే.దీనిలో సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అగ్రస్థానంలో నిలిచి కళాశాల ఘనతను పునరావృతం చేసారని కళాశాల ప్రిన్సిపాల్ వూటుకూరి.శేషారత్నకుమారి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త,విద్యాధికులు,హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత,రాజ్యసభ సభ్యులు మరియు సాయిస్ఫూర్తి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి.పార్థసారథిరెడ్డి , విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి.అన్విద వర్చువల్ గా మాట్లాడుతూ ఉపాధ్యాయులు,తల్లీదండ్రులు మరియు విద్యార్థినీ,విద్యార్థుల కృషి అభినందనీయమని చెప్పారు. కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యలో పరీక్షలు విజయానికి ఒక సోపానం దానికి మీ శాయశక్తులా కృషి చేయడం వల్ల మీకృషి మీకు అద్భుతమైన ఫలితాలు తెస్తుంది. విద్యపై దృష్టి కేంద్రీకరించి సానుకూలంగా మరియు ప్రశాంతంగా పరీక్షలలో ఉత్తీర్ణత సాధించడానికి ఆత్మవిశ్వాసంతో ఉండాలని కోరారు. విద్యార్థినీ,విద్యార్థులు పట్టుదలతో చదువుకొని అత్యధిక మార్కులు సాధించి సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు.సాయిస్ఫూర్తి




అటానమస్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం ఉన్నత ప్రమాణాలు పాటిస్తూ విద్యార్థినీ, విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తూ విద్యతో పాటు వైజ్ఞానిక,సృజనాత్మకత ప్రతిభను వెలికి తీస్తుందన్నారు. ఇంజనీరింగ్ విద్య ఉత్తీర్ణత మీ జీవితానికి గొప్ప మలుపు అన్నారు. తల్లీదండ్రులు పిలల్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. విద్యార్థినీ,విద్యార్థుల తల్లీదండ్రులు కలలను నిజం చేయాలనీ కోరారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థినీ,విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు.

# చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడవద్దు

**- ఎన్నికల బందోబస్తు ను పరిశీలించిన ఏసిపి వసుంధర యాదవ్.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సత్తుపల్లి మున్సిపల్ ఎన్నికల విధులకు హాజరైన సిబ్బందికి డ్యూటీ లో నిర్వహించాల్సిన విధుల గురించి కల్లూరు ఏ సి పి వసుంధర యాదవ్ ,సత్తుపల్లి ఎస్ హెచ్ ఓ శ్రీహరి బ్రీఫింగ్ చేయడం జరిగింది. ఇట్టి బందోబస్తుకు ఏ సి పి సి ఐ -3, ఎస్ఐ-12, మరియు 200 మంది సిబ్బంది తో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందువలన మరియు జిల్లాలో 163/ బి ఎన్ ఎస్ ఎస్ అమలులో ఉన్నందువలన ప్రజలు గుంపులుగా ఉన్నా, చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడినా చట్టప్రకారం చర్యలు తీసుకొనబడును. ప్రతి ఒక్కరూ ఎన్నికల విధులలో ఉన్న పోలీస్ సిబ్బంది విధులకు సహకరించాలని సత్తుపల్లి పోలీసు తరపున విజ్ఞప్తి చేస్తున్నాం అని సత్తుపల్లి శ్రీహరి కోరినారు.

# కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్న కేంద్రం

## సిఐటియు కోశాధికారి చలమాల విఠల్రావు




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండలం విఎం బంజర్ గ్రామంలోని చలమాల సూర్యనారాయణ భవనంలో తాండ్ర రాజేశ్వరరావు అధ్యక్షతన వామపక్షాలు, కార్మిక సంఘాల సంయుక్త సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో సిఐటియు ఖమ్మం జిల్లా కోశాధికారి చలమాల విఠల్ రావు మాట్లాడుతూ, కార్మిక మెడలకు ఉరితాడు బిగించే లేబర్ కోళ్లు తీసుకొచ్చిన కేంద్ర ప్రభుత్వం వారి జీవితాలతో ఆడుకుంటుందని అన్నారు. కేంద్రంలో 2014లో అధికారంలోకి వచ్చిన బిజెపి ఎండీఏ ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, అలాగే మన దేశం నుంచి తరలి వెళ్లిన సిస్ బ్యాంకు లో ఉన్న నల్లధనాన్ని వెలికి తీసి,ప్రతి మహిళకు 15 లక్షల ఇస్తామని,నిత్యవసర వస్తువులు తగ్గిస్తామని, అలాగే ప్రభుత్వ రంగం బలోపేతం చేస్తామని హామీ ఇచ్చి, ఒక్కొక్క హామీ అమలు చేయలేదని విమర్శించారు. కార్పొరేట్ వ్యవసాయం తీసుకువచ్చి రైతాంగాన్ని రోడ్లమీద పడవేసి, కుట్రలు చేస్తుందన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా విబిజి రాంజీ పథకం తీసుకొచ్చారని దీనివల్ల వ్యవసాయ కార్మికులు ఉపాధి హామీ హక్కు పని హక్కుని కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం( ఎమ్మెల్ మాస్ లైన్ ) జిల్లా నాయకులు బీరెల్లి లాజరు మాట్లాడుతూ, రైతాంగానే దెబ్బతీస్తే విత్తన సంస్కరణ బిల్లు విద్యుత్ సంస్కరణ బిల్లు తీసుకురావడంని అందరూ ఖండిస్తూ ఫిబ్రవరి 14న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సిఐటియు ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి మల్లూరు చంద్రశేఖర్ మాట్లాడుతూ, కార్మిక వర్గాన్ని, రైతులను,వ్యవసాయ కూలీలను,దగా చేస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంస్కరణ బిల్లులను అందరూ వ్యతిరేకించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర హక్కుల సంఘం నాయకులు కాటినేని శ్రీనివాసరావు, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు చిట్టి మొదల కృష్ణ నల్లమల్ల అరుణ్ ప్రతాప్, మండల ఉపాధ్యక్షులు చలమాల నరసింహారావు, మహిళా సంఘం మండల కార్యదర్శి మిట్టపల్లి నాగమణి, ప్రజానాట్యమండలి డివిజన్ అధ్యక్షుడు కంటే సత్యం, డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు బుక్కే ప్రసాదు, కలకోట అప్పారావు, హమాలీ యూనియన్ అనప రెడ్డి,గుజ్జ వెంకటేశ్వర్లు,మిద్దె స్వామి, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కొప్పుల గోవిందరావు, బుడ్డియ్య, దేశిని. వెంకటేశ్వరరావు, వి. రవీంద్ర,చంద్రశేఖర్, దొంతు మాధవ, మంగయ్య, నాగేశ్వరరావు, మేకల బాజీ, తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 11న ఓటు వేసేందుకు ప్రభుత్వ ఉద్యోగులకు అనుమతి మంజూరు.....

**కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనుదీప్ దురిశెట్టి**



ఖమ్మం (సూర్య బ్యూరో): ఫిబ్రవరి 11న మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో జిల్లాలో ఎన్నికలు జరుగుతున్న 5 మున్సిపాలిటీలు (కల్లూరు, సత్తుపల్లి, మధిర, వైరా, ఏదులాపురం) పరిధిలో ఓటు హక్కు ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు ఓటు హక్కు వినియోగానికి అనుమతి మంజూరు చేయాలని జిల్లాలోని ప్రభుత్వ శాఖాధికారులకు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో ఆదేశాలు జారీ చేశారు. ఫిబ్రవరి 11న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లో పని చేసే సిబ్బందికి కూడా ఓటు హక్కు వినియోగం కోసం తప్పని సరిగా అనుమతి మంజూరు చేయాలని, మున్సిపాలిటీలో ఓటు హక్కు ఉన్నట్లు ప్రభుత్వ సిబ్బంది సంబంధిత శాఖాధికారులకు వివరాలు సమర్పించి అనుమతి పొందాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సమాచార హక్కు చట్టంను వినియోగించుకోవాలి

**-ఆర్టీఐ కమీషనర్ పీ.వీ.శ్రీనివాస్**



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ సమాచార హక్కు చట్టం ను వినియోగించుకోవాలని ఆర్టీఐ కమీషనర్ పీ.వీ.శ్రీనివాస్ సూచించారు.మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో మంగళవారం చట్టం పై అవగాహన సదస్సు ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...చట్టం వలన ఉపయోగాలను పొందాలని సూచించారు. అందుకు ప్రతీ ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు.సమాచారం అడగటం ద్వారా బాధ్యతయుతంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు,మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ.మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు తదితరులు పాల్గొన్నారు. పలువురు వివిధ సమస్యల పై వినతి పత్రాలను అందించారు. ఆర్టీఐ ద్వారా అడిగిన సమాచారం ను పూర్తిగా ఇవ్వటం లేదని జి సత్యనారాయణ పసుమర్తి శ్రీనివాస్ లు కమిషనర్ కు వినతి పత్రం అందించారు. అదేవిధంగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కోరారు. అనంతరం కమిషనర్ను మామిడి వెంకన్న,ఐచ్చులకూరి నాగరాజు,కడియాల నరేష్ తదితరులు ఘనంగా సన్మానించారు.

## ఘనంగా దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.మండలం లోని వివిధ గ్రామాలలో కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించారు.పలు దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యాలయంలో మహిళ నాయకురాలు పసుపులేటి శ్రీలత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి వేడుకలను చేపట్టారు.ఈ కార్యక్రమంలో చెరుకూరి వీరభద్రం,జెర్రిపోతుల సత్యనారాయణ,యం. వెంకన్న,కురాకుల నాగేశ్వరరావు. పసుపులేటి ఉపేందర్, సుభాన్,కాసాని సతీష్, దోసపాటి శేఖర్,కడియాల నరేష్,పాకనాటి కన్నారెడ్డి,మండది నాగశ్రీను,ఉల్లోజి ప్రభుదాసు,మేకల అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లాను క్రీడా ప్రతిభకు కేంద్రంగా తీర్చిదిద్దాలి...

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-రాష్ట్ర స్థాయిలో జిల్లా గౌరవం పెంచేలా క్రీడాకారుల ప్రదర్శన ఉండాలి,-సర్దార్ పటేల్ స్టేడియంలో సీఎం కప్ 2025-26 జిల్లా స్థాయి పోటీలను క్రీడాజ్యోతి వెలిగించి లాంఛనంగా ప్రారంభించిన జిల్లా కలెక్టర్**





ఖమ్మం (సూర్య బ్యూరో): సీఎం కప్ 2025-26 రాష్ట్ర స్థాయి పోటీలలో ఖమ్మం జిల్లాకు ప్రస్తుత సంవత్సరం కనీసం75 మెడల్స్ వచ్చేలా క్రీడాకారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్, స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహిస్తున్న సీఎం కప్ 2025-26 జిల్లా స్థాయి క్రీడా పోటీలను మంగళవారం క్రీడా జ్యోతి వెలిగించి, ప్రారంభ సూచకంగా బెలూన్లను గాలిలో ఎగురవేసి లాంఛనంగా పోటీలను ప్రారంభించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సీఎం కప్ 2025-26 క్రీడా పోటీలను గ్రామ, మండల, నియోజక వర్గ స్థాయిలో విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. పోటీలలో గెలుపొంది, జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. 44 రకాల క్రీడలలో జిల్లా స్థాయి పోటీలు జరుగుతాయని, ఇక నుంచి పోటీ మరింత ఎక్కువగా ఉంటుందని అన్నారు.క్రీడాకారులు ప్రతి ఒక్కరు బలంగా విజయం సాధిస్తామని విశ్వాసంతో జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనాలని కలెక్టర్ తెలిపారు. క్రీడలలో గెలుపోటములు సహజమని, మన వంత వంద శాతం ప్రయత్నం చేయడం మన బాధ్యతని అన్నారు. క్రీడలలో గెలిచినప్పుడు పొంగి పోవడం, ఓడిపోయినప్పుడు కృంగి పోవడం చేయవద్దని అన్నారు. ప్రతి ఒక్కరూ తప్పని సరిగా క్రీడా స్ఫూర్తి కల్గి ఉండాలని, ఈ స్ఫూర్తి మనకు జీవితకాలంలో చాలా అంశాలలో ఉపయోగపడతాయన్నారు. గత సంవత్సరం ఖమ్మం జిల్లాకు రాష్ట్రస్థాయి పోటీలలో 47 మెడల్స్ సాధించారని, ప్రస్తుత సంవత్సరం 75 మెడల్స్ సాధన లక్ష్యంగా క్రీడాకారులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర స్థాయి సీఎం కప్ 2025-26 క్రీడా పోటీలకు ఖమ్మం జిల్లా నుంచి అత్యుత్తమ బృందాలను పంపే విధంగా క్రీడా కోచ్ లు చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి క్రీడా జెండాను ఎగురవేశారు. ప్రారంభ పోటీలలో క్రీడాకారులను పరిచయం చేసుకొని, వారితో కలిసి కాసేపు వాలీబాల్ ఆడారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి టి. సునీల్ రెడ్డి, జిల్లా విద్యా శాఖాధికారిణి చైతన్య జైని, అధికారులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.













## మునిసిపల్ ఎన్నికల పర్యవేక్షణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు....

**జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ**

**-పోలింగ్ సరళి పరిశీలన కొరకు కలెక్టరేట్ లో 5 స్క్రీన్లు ఏర్పాటు**

**-కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వెబ్ క్యాస్టింగ్ మానిటరింగ్ సెల్ ను పరిశీలించిన జిల్లా రెవెన్యూ అధికారిణి**



ఖమ్మం (సూర్య బ్యూరో): మునిసిపల్ ఎన్నికల పర్యవేక్షణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారిణి కలెక్టరేట్ సమావేశ మందిరం లో ఏర్పాటు చేసిన వెబ్ క్యాస్టింగ్ మానిటరింగ్ సెల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ మాట్లాడుతూ జిల్లాలో 5 మున్సిపాలిటీలకు సంబంధించి మొత్తం 117 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలు, వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేయడం ద్వారా ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు చర్యలు చేపట్టామని తెలిపారు.పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళి పర్యవేక్షించేందుకు మున్సిపాలిటీకి ఒకటి చొప్పున కలెక్టరేట్ లో 5 స్క్రీన్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు సరిగా పనిచేస్తున్నాయో లేదో చివరిసారి క్రాస్ చెక్ చేసుకోవాలని డిఆర్ఓ సంబంధిత అధికారులకు సూచించారు.ఈ పరిశీలనలో డిఆర్ఓ వెంట జిల్లా పర్యాటక అధికారి సుమన్ చక్రవర్తి, టెక్నికల్ మేనేజర్ హనుమా చారి, ఈడిఎం దుర్గాప్రసాద్, టెక్నికల్ టీం సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# మునిసిపల్ పోలింగ్‌కు పటిష్ట ఏర్పాట్లు..

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి**
**-సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్, సీసీ కెమెరాలతో పర్యవేక్షణ**
**-అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు**
**- కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ కేంద్రాలను తనిఖీ చేసి, ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**కల్లూరు ఫిబ్రవరి10(సూర్య న్యూస్)**

జిల్లాలో ఐదు మున్సిపాలిటీ లలో పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాటు చేశామని, ప్రజలు ఎటువంటి ఒత్తిళ్లు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.ఫిబ్రవరి 11 బుధవారం న నిర్వహించే మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా కల్లూరు మున్సిపాలిటీకి కల్లూరు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నందు ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలతో పాటు రిసెప్షన్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రా లను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళ వారం తనిఖీ చేశారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ లో వినియోగించే ఎన్నికల సామాగ్రిని పరిశీలించి, పోలింగ్ సిబ్బందితో కలెక్టర్ మాట్లాడారు. ఓటర్ లకు బ్యాలెట్ పేపర్స్ ఇవ్వడం, పివో డైరీ నింపడం, అన్ని ఫార్మ్స్ ఎలా



నింపాలి, ఏజెంట్స్ సిగ్నేచర్ ఎక్కడ తీసుకోవాలి, పోలింగ్ పూర్తి అయిన తర్వాత బ్యాలెట్ బాక్స్ సీలింగ్, స్ట్రాంగ్ రూం కు తరలింపు తదితర అంశాల మీద పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల విధులు నిర్వహించే వారికి ఏర్పాటు చేసిన చోటనే బస చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలను విజవంతంగా పూర్తి చేసిన స్ఫూర్తితో జిల్లాలో పురపాలక ఎన్నికలను పకడ్బందీ చర్యలతో ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా నిర్వహిస్తామని వెల్లడించారు. ఫిబ్రవరి 11 బుధవారం కల్లూరు, మున్సిపాలిటీ లలో వార్డు మెంబర్ స్థానాలకు పోలింగ్ జరుగుతుందని అన్నారు. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమై సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, ఫిబ్రవరి 13న కౌంటింగ్ నిర్వహించి ఫలితాలను వెల్లడిస్తామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత కు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు కల్పించామని వివరించారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లొకేషన్స్ గుర్తించి ఆయా కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశామని, సీసీ కెమెరా ద్వారా నిరంతర పర్యవేక్షిస్తామని, సెన్సిటివ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లు నియమించినట్లు కలెక్టర్ తెలిపారు.ప్రజలు ఎటువంటి ఒత్తిడులు, భయాందోళనలు లేకుండా తమ ప్రజాస్వామ్యమైన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించాలని అన్నారు. ఓటు హక్కు అందరి భాద్యత అని, ప్రతి ఓటు విలువైనదని,



ఓటర్లు అందరూ నిర్ణిత సమయానికి పోలింగ్ కేంద్రాలకు వచ్చి, ఎవరి ప్రభావానికి లోనుకాకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని కలెక్టర్ కోరారు.ఎన్నికల సజావు నిర్వహణకు పూర్తిస్థాయిలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేసి, మైక్రో అబ్జర్వార్లను నియమించినట్లు వివరించారు. ఎన్నికల సామాగ్రి పోలింగ్ కేంద్రాలకు, తిరిగి పోలింగ్ కేంద్రాల నుండి స్ట్రాంగ్ రూమ్ కు తరలింపుకు సరిపడా బస్సులను సిద్ధం చేసినట్లు, పోలీస్ ఎస్కార్టుతో బందోబస్తుకు కార్యాచరణ చేసినట్లు తెలిపారు.
ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛ, న్యాయబద్దంగా జరిగేలా అన్ని వర్గాల వారు సహకరించాలని కలెక్టర్ కోరారు. పోలింగ్ సిబ్బంది, అన్ని శాఖల అధికారులు, పోలీస్ శాఖ సమన్వయంతో పనిచేసి ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు, తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు, ప్రత్యేక అవసరాలున్న ఓటర్లకు సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి, ఎన్నికల ప్రత్యేక అధికారి చెలపతి రావు, ఎమ్మార్వో పులి సాంబశివుడు, మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమ్మెకు దూరంగా ఉండండి

**- ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

కార్మిక సంఘాలు ఫిబ్రవరి 12వ తేదీన తలపెట్టిన ఒక్క రోజు సమ్మెకు సంబంధించి జి.ఎం కార్యాలయంలో తేదీ 10.02.2026 న అన్ని యూనియన్ల ప్రతినిధులతో ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్, సత్తుపల్లి ఏరియా ఇతర అధికారులు సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక సంఘాలు ఫిబ్రవరి 12 వ తేదీన తలపెట్టిన ఒక్క రోజు సమ్మెకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. విధులకు హాజరు అయ్యి -- లక్ష్య సాధనలో సహకరించాలని కోరారు. కొన్ని కార్మిక సంఘాలు, సింగరేణి కార్మికులు కూడా దీనిలో పాల్గొనాలని పిలుపునిచ్చాయి. కానీ గమనించాల్సిన విషయం ఏమిటంటే ఈ సమ్మె డిమాండ్లలో అత్యధికం సింగరేణి కార్మికులకు మాత్రమే సంబంధించినవి కావు, సింగరేణి యాజమాన్యం తీర్చగలిగినవి కూడా కావు, సింగరేణి సంస్థ పరిధిలోని సమస్యలు చర్చల ద్వారా పరిష్కరించుకునే అవకాశం కలదు. అటువంటప్పుడు మన కార్మికులు ఈ సమ్మెలో పాల్గొనవలసిన అవసరం ఉందా అని ప్రశ్నించారు. ఆలోచన చేయమని కోరారు.వివిధ కారణాల వలన ఈ ఆర్థిక సంవత్సరం, నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి మరియు ఓవర్ బర్డెన్ తొలగింపులో కొంత వెనుకబడి ఉన్నాము. ఈ సమయంలో, లక్ష్యసాధనకు ప్రతీ రోజు సాధించే ఉత్పత్తి కూడా ఎంతో తోడ్పాటునందిస్తుంది. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరగడానికి మనం నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి సాధించి, రవాణా చేస్తూ సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని గుర్తు చేశారుమనం ఒక్కరోజు సమ్మె చేస్తే.....కంపెనీకి కలిగే ఉత్పత్తి నష్టం విలువ - సుమారు రూ.77



కోట్లుకార్మికులు కోల్పోయే వేతనాలు -సుమారు రూ.12 కోట్లుఒక్క రోజు ఉత్పత్తి నష్టం --2.20 లక్షల టన్నులు గత ఆర్థిక సంవత్సరం 2024-25లో 69.01 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి, 65.27 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా జరిగినది. లాభాల బోనస్, పిఎల్ఆర్ బోనస్లు ఉద్యోగులకు చెల్లించడం జరిగినది. వివిధ సంక్షేమ పథకాలను కూడా అమలు చేయడం జరుగుతున్నది అని విజ్ఞప్తి చేశారు.ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు మనం సుమారు 49 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించాం. మిగిలిన 23 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని లక్ష్య సాధనకై ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన రెండు నెలలు ప్రతీ రోజు శ్రమించాల్సి ఉంది.కనుక ఫిబ్రవరి 12వ తేదీన తలపెట్టిన సమ్మెకు దూరంగా ఉండి, విధులు నిర్వహించా ల్సిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ సభకు సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఎస్ ఓ టు జి ఎం బొల్లం శ్రీనివాసు,ప్రాజెక్టు ఆఫీసర్లు జె వి ఆర్ ఓ సి ఎన్ వీ ఆర్ ప్రహ్లాద్, కిష్టారం ఓసీ ఏ ఎల్ ఎస్ వి సునీల్ వర్మ, ఏరియా ఇంజినీర్ కే సోమశేఖర్, కాలరీ మేనేజర్లు జె వి ఆర్ ఓ సి బి రాజేశ్వరరావు, కిష్టారం ఓ సి రామకృష్ణ, సంక్షేమ అధికారులు శ్రీమతి కావ్య, శ్రీనివాస్, సత్తుపల్లి ఏరియా కిష్టారంఓసీ యొక్క గుర్తింపు సంఘం, ప్రాతినిధ్య సంఘం, ఇతర యూనియన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ కంప్యూటర్ శిక్షణ కార్యక్రమం ఘన విజయం

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**



ఖమ్మం నగరంలో విజయ ఏజెన్సీస్ (విజయ ఏజెన్సీస్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఆన్‌లైన్ కంప్యూటర్ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికిడా. విజేత వేల్పుల గారు,జిల్లా సంక్షేమాధికారిణి,ఖమ్మం జిల్లాముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డా. విజేత గారు మాట్లాడుతూ కంప్యూటర్ నైపుణ్యాలు నేర్చుకోవడం ద్వారా యువతకు ఉపాధి అవకా శాలు పెరుగుతా యని తెలిపారు. అవసరమైన వారికి ఉచితంగా శిక్షణ అందించి, ఉద్యోగ అవకాశాలు కల్పించడం అభినందనీయమని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ఆన్‌లైన్ కంప్యూటర్ శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు మరియు అవార్డులు అందజేశారు .కార్య క్రమ నిర్వాహకురాలు విజయ నూతి గారు,(విజయ ఏజెన్సీస్) మాట్లాడు తూ పేద మరియు అవసరమైన విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఇప్పటికే 5 బ్యాచెస్ ముగిం చుకునము..పేద మరియు అర్హత గల విద్యార్థులకు ఉచితంగా కంప్యూ టర్ శిక్షణ అందించి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు.





# ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్ ):**

మండలంలోని కలకోట గ్రామంలో ని ఎస్సీ కాలనీ లో మంగళవారం సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత కళాజాత బృందం మాట-పాట ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించారు. తడి చెత్త, పొడి చెత్త వేరుచేసి పంచాయతీ ట్రాక్టర్ ద్వారా డంపింగ్



యార్డ్ కు తరలించేందుకు గ్రామ పంచాయతీ సిబ్బందికి గ్రామ ప్రజలు సహకరించాలని సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పైడిపల్లి అనిత మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలు అర్హత గల ప్రతి ఒక్కరికి అందించడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ప్రజల ఆరోగ్య భద్రత ప్రభుత్వ లక్ష్యమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, కళాకారులు పమ్మి రవి, అలవాల నందు, బొమ్మెర ముత్యం, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేడే ఇల్లందు మున్సిపాలిటీకి పోలింగ్

**- కాంగ్రెస్ బీఆర్ఎస్ ల మధ్య నే ప్రధాన పోటీ**
**- అక్కడక్కడ రెబల్స్, స్వతంత్ర అభ్యర్థుల జోరు**




ఇల్లందు సూర్య ఆర్సి (మేజర్ న్యూస్) – ఇల్లందు మున్సిపాలిటీకి నేడు ఎన్నికలు జరగనున్నాయి. కాంగ్రెస్ పార్టీ 24 మంది అభ్యర్థులను పోటీలోకి దింపగా, టిఆర్ఎస్ పార్టీ మిత్ర పక్షాలతో కలిసి 24 వార్డుల్లో పోటీ చేస్తుంది. అయితే 21 వార్డుల్లో టిఆర్ఎస్ అభ్యర్థులు పోటీ చేస్తుండగా, మిత్రపక్షాలైన సిపిఐ రెండు స్థానాల్లో, సిపిఎం ఒక స్థానంలో పోటీకి దిగింది. భారతీయ జనతా పార్టీ నుండి 17 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ నుండి ఇద్దరు అభ్యర్థులు, బహుజన సమాజ్ (బీఎస్పీ) నుండి ఒక అభ్యర్థి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నుండి ఒక అభ్యర్థి పోటీలోకి దిగగా మరి కొంతమంది స్వాతంత్రులు గెలుపు కోసం పోరాటం చేస్తున్నారు. కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలకు చెందిన అభ్యర్థులు ఎవరికి వారే గెలుస్తామన్న ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇకపోతే భారతీయ జనతా పార్టీ విషయానికి వస్తే ఇద్దరూ అభ్యర్థులు ఆయా అవార్డుల్లో గట్టి పోటీ ఇచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. అదేవిధంగా 23వ వార్డులో సిపిఐ, కాంగ్రెస్ కి మధ్య, 13వ వార్డులో కాంగ్రెస్, టీఆర్ఎస్ ల మధ్య గట్టి పోటీ ఉన్నది. కాంగ్రెస్ 15 వార్డులను, టిఆర్ఎస్ పార్టీ 12 వార్డులను గెలుచుకుంటామని ఎవరికి వారే ప్రకటించుకుంటున్నారు. స్వతంత్రులు సైతం నాలుగైదు చోట్ల తామే గెలుస్తామన్న ధీమాలో ఉన్నారు. ఈసారి ఎన్నికలు ఎంతో రసవత్తరంగా, ఉత్కంఠగా జరుగుతుండటంతో రాజకీయ పార్టీలలో ఎన్ని గెలుస్తామో న న్న గుబులు ఎక్కువైంది. ఇదిలా ఉండగా గత కౌన్సిల్లో తాజా మాజీలు సైతం తాము గెలుస్తామన్న ఉత్సాహంలో ఉన్నారు. అయితే గత కౌన్సిల్లో పనిచేసిన 9 మంది వివిధ పార్టీలకు చెందిన కౌన్సిలర్లు ఈ ఎన్నికల్లో కూడా అభ్యర్థులుగా నిలిచారు. వీరిలో ఇద్దరూ లేక ముగ్గురు గెలవకపోవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఈసారి జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికలు ఊహించని విధంగా పరిణామాలు జరగవచ్చునని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

# ఎల్పీఎల్ విజేతగా పాల్వంచ

**యువత క్రీడలపై మక్కువ పెంచుకోవాలి**
**క్రీడాకారులకు పోలీస్ సహకారం ఎప్పుడూ ఉంటుంది.**
**సి.ఐ నాగబాబు**







మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్) – యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని...క్రీడాకారులకు పోలీసుల సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని సి ఐ పాటి నాగబాబు స్పష్టం చేశారు. గత ఎనిమిది రోజులుగా మణుగూరు నేతాజీ సుభాష్ చంద్రబోస్ మైదానంలో జరుగుతున్న ఎల్పీఎల్ టెన్నిస్ బాల్ టోర్నమెంట్ లో విజేతగా పాల్వంచ జట్టు నిలిచింది. రన్నర్స్ గా మణుగూరు నిలబడింది. విజేతలుగా నిలిచిన జట్లకు సి ఐ నాగబాబుతో పాటు తహశీల్దార్ అద్దంకి నరేశ్ లు ట్రోఫీలను అందజేశారు. విన్నర్స్ కి రూ 30 వేల నగదు,రన్నర్స్ కి రూ 20 వేల నగదు తో పాటు ట్రోఫీలను అందజేశారు. అలాగే ఉత్తమ బ్యాట్స్ మెన్ గా ఉదయ్,ఉత్తమ బౌలర్ గా నిఖిల్ లు అవార్డులు అందుకున్నారు. అలాగే విన్నర్స్,రన్నర్స్ ప్రైజ్ మనీని నవీన్ బాబు అందించినట్లు నిర్వాహకులు ఉమ, శశి, నాగరాజులు తెలిపారు.అలాగే విన్నర్స్ ట్రోఫీని మణుగూరు నేతాజీ వాకర్స్ క్లబ్ సభ్యులు స్పాన్సర్ చేశారు. కార్యక్రమంలో డి టి రామారావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పిండిగ వెంకట్,కార్యదర్శి మార్తి శ్రీనివాసరావు, సీనియర్ పాత్రికేయులు పొనగంటి కృష్ణ,నేతాజీ వాకర్స్ క్లబ్ సభ్యులు ఆర్.రామ్మూర్తి, యాదగిరి గౌడ్,గోల్డ్ షాప్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి 16వ వార్డును అభివృద్ధి చేస్తా

**ప్రజల కోసం మరింతకాలం సేవకై మీ ఓటు అవసరం**
**భారీ మెజారిటీ అందించండి దండా బత్తుల ఆదిలక్ష్మి**
**పథకాలు అందరికీ అందేలా చేస్తా**

అశ్వరావుపేట టౌన్, సూర్య(మేజర్ న్యూస్)
అశ్వరావుపేట మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో దండా బత్తుల ఆదిలక్ష్మి తమ ప్రజలపట్ల విశ్వాసాన్ని తెలియచేశారు. 16వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా ఉన్న ఆమె ఇంతవరకు ప్రజలకు ఎంతో సేవ చేశారని,తమకు వేసే ఓటు వృధా కాదని 16వ వార్డు ప్రజలు చర్చించుకుంటున్నారు. మరింత వివరాల్లోకి వెళ్తే 30 సంవత్సరాలు ప్రజలలో ఆమెకు ఉన్న అనుబంధంతో దండా బత్తుల ఆదిలక్ష్మి16వ వార్డు ప్రజలను తమ కుటుంబంగా చూసుకున్నరని, మనం ఆమెకు వేసే ఓటు తమ కుటుంబాలకు,తమ అభివృద్ధికి వేసినట్లే అని,మూడుసార్లు వార్డు మెంబర్గా గెలిచినట్లు మరోసారి విజయం సాధించటం తథ్యం అని. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమాలుఇందిరమ్మ ఇళ్లు, రైతు సంక్షేమంప్రతి ఇంటికి చేరేలా దండ బత్తుల ఆదిలక్ష్మి చూస్తారని. రోడ్లు, డ్రెయిన్లు, విద్యుత్, నీటి సమస్యలు పరిష్కరిస్తాను. పారిశుధ్య కార్యక్రమాలు అన్ని వీధుల్లో అమలవుతాయి,“ప్రజాక్షేత్రంలో బహిరంగంగా చర్చించుకుని విషయం.



# నేటి మన ఓటు... భవిష్యత్తుకు బాట

**- విద్యావంతులు మేధావులు ఆలోచన పరులు ఆలోచించండి**
**- ఇప్పటికే అధికార దాహంతో ప్రజలపై పెత్తనం సాగించారు**
**- ప్రజలకు అందుబాటులో ఉండే తనలాంటి వారికి ఒక్క అవకాశం ఇవ్వండి**
**- 56 వ డివిజన్ బిజెపి అభ్యర్థి గాయత్రి**

కొత్తగూడెం, సూర్య ( మేజర్ న్యూస్ )- ప్రజలకు ఉన్న బలహీనతలను ఆసరా చేసుకుని స్థానిక సంస్థల ఎన్నికల బరిలో దిగిన రాజకీయ నాయకులు తమకున్న ఆర్థిక, అంగ బలంతో గెలవాలని యోచిస్తున్నారని 56వ డివిజన్ బిజెపి అభ్యర్థి సముద్రాల గాయత్రి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. నేటి మన ఓటు... భవిష్యత్తుకు బాట వేసే అవకాశం ఉన్నందున నిత్యం ప్రజలలో కలిసిమెలిసి తిరిగే అభ్యర్థిని ఎంపిక చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తనను కలిసిన ఓటర్లకు అభిప్రాయం వ్యక్తం చేశారు. గతంలో రెండు మూడు సార్లుగా మున్సిపల్ కౌన్సిలర్ గా ఎన్నికైన వారు తమ 56 వ డివిజన్ లో ఎలాంటి అభివృద్ధి చేశారు ఒక్కసారి పరిశీలించు కొని తమ ఓటును సద్వినియోగపరుచుకోవాలని సూచిస్తున్నారు. ప్రజలకున్న ఓటు హక్కుతోనే మన ప్రాంతానికి అభివృద్ధి చేసే వ్యక్తులను ఎంపిక చేసుకుని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే తమలాంటి వ్యక్తులను ఎన్నుకోవాలని కోరారు. దేశంలో గత 12 ఏళ్లుగా నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా కొనసాగాతున్నారని,భారతీయ జనతా పార్టీ నిస్వార్ధంగా ప్రజాసేవలో ఉన్నందున బిజెపి ప్రభుత్వంలో ఎలాంటి అవినీతి అక్రమాలకు తావు లేకుండా పాలన కొనసాగిస్తున్నారని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.



కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కు తొలిసారిగా జరుగుతున్న ఎన్నికలను పురస్కరించుకుని 56 వ డివిజన్ లో ఇంటింటికి తిరిగి ప్రజలను బిజెపి అభ్యర్థిగా తనని గెలిపించాలని కోరానని, నెలకొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తూనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న అందిస్తున్న సంక్షేమ పథకాలను పేద బడుగు బలహీనవర్గాల ప్రజలకు అందే విధంగా కృషి చేస్తానని అందుకే తనకు ఒక అవకాశం ఇవ్వాలని కోరారు.

# రంజాన్ మాసానికి స్వాగతం

**- జమాతే ఇస్లామి హింద్ మహిళా విభాగం**

కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్ )- పవిత్ర రంజాన్ మాసానికి స్వాగతం పలుకుతూ రామవరం రుద్రంపూర్. జమాతే ఇస్లామి హింద్ మహిళా విభాగం ఆధ్వర్యంలో రామవరం అల్ హుదా ఇస్లామిక్ సెంటర్ లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో. జిల్లా అధ్యక్షురాలు సఫూర మాట్లాడుతూ మనిషిని మనిషిగా మంచి మానవత్వపు విలువలు కలిగి వారిగా మల్చడం కోసం సృష్టి కర్త అల్లాహ్ ఉపవాసాలు తప్పని సరి చేసాడని ఉపవాసాల అసలు ఉద్దేశం అల్లాహ్ యెడల భయభక్తులు జనింపజేయడమే అని అన్నారు. రుద్రంపూర్ రామవరం అధ్యక్షురాలు మాట్లాడుతూ మానవాళి మార్గదర్శి మానవ జీవిత మర్మాన్ని వివరించే దైవఅవాదేశాల గ్రంథం ఖుర్ఆన్ అవతరించిన నెల రంజాన్ నెల అని, ఆకలి అంటే ఏమిటో తెలుసుకుని సమాజం లోని పెదసాదల పట్ల సానుభూతి వ్యక్తం చేసే శిక్షణ గరిపే మాసం అన్నారు. ఈ కార్యక్రమంలో షాహిన్, అప్సరి, షాహేదా, షమీం తదితరులు పాల్గొన్నారు.



# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



**– వీ కే వర్క్ షాప్ లో కార్మిక సంఘాల జేఏసీ గేట్ మీటింగ్**

కొత్తగూడెం సింగరేణి, సూర్య ( మేజర్ న్యూస్)= నాలుగు లేబర్ కోడ్ ల చట్టం రద్దు కోరుతూ కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాల పట్ల నిరసన తెలియజేస్తూ దేశవ్యాప్తంగా ఈ నెల 12న జరిగే సమ్మెను సింగరేణి లో జయప్రదం చేయాలని కోరుతూ జాతీయ కార్మిక సంఘాలు మంగళవారం వీ కే వర్క్ షాప్ లో సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం 29కార్మిక చట్టాలను రద్దు చేస్తూ తీసుకువచ్చిన 4లేబర్ కోడ్ లు దేశవ్యాప్తంగా ఉన్న కార్మికవర్గాల హక్కులను కాలరాసే విధంగా ఉందని తక్షణమే 4లేబర్ కోడ్ లను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. 8గంటల పని విధానాన్ని మారుస్తూ 12గంటలు గా మార్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. చికాగో అమరవీరుల పోరాట ఫలితంగా సాధించుకున్న 8గంటల పని విధానాన్ని మారుస్తూ కార్మికులను సమ్మె హక్కుకు సైతం దూరం చేస్తూ చట్టంలో అనేక మార్పులు తీసుకువచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని వారు మండి పడ్డారు. 12గంటల పనివిధానంలో మహిళా కార్మికురాళ్లు అనారోగ్యంతో బాధపడే కార్మికులు, సీనియర్ కార్మికులు ఎలా పని చేస్తారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా బొగ్గగనులను వేలం వేస్తూ బొగ్గుబావులను ప్రైవేటీకరణ చేయడం, ప్రభుత్వ రంగ సంస్థ సంస్థలను అమ్మడం తదితర చర్యలతో కార్మికవర్గానికి అన్యాయం చేస్తున్నారని అన్నారు. కార్మికులతో వెట్టి చాకిరి చేయించడానికి వారి హక్కులను కాలరాసే విధంగా ప్రవేశపెడుతున్న ఈ నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేసి 29కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ కతర్ల రాములు, ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ ఎం డి రజాక్, ఇఫ్టు ప్రధాన కార్యదర్శి సీతారామయ్య,సి ఐ టీ యు కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్, ఏఐటీయూసీ వర్క్ షాప్ పిట్ కార్యదర్శి మధు కృష్ణ, ఏఐటీయూసీ సెంట్రల్ కౌన్సిల్ సభ్యులు హుమాయూన్ ఆఫీస్ బేరర్ గుమ్మడి వీరయ్య, ఐ ఎన్ టి యు సి పిట్ కార్యదర్శి సత్తార్ పాషా, పిట్ కమిటీ సభ్యులు రాజ్ కుమార్, గుమ్మడి మురళి,కరుణాకర్,సత్యనారాయణ, రోషన్,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడంలో రికార్డ్ సృష్టించిన విశ్వామిత్ర చౌహాన్



కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)– పర్యావరణ పరిరక్షణ కొరకు తన వంతు బాధ్యతగా కృషి చేస్తూ 1199 మొక్కలు నాటడం పూర్తి చేసినందుకు గానుగ విశ్వామిత్ర చౌహాన్ కు వరల్డ్ రికార్డును వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ నిర్వాహకులు అందజేశారు.ఇటీవల మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఇండోర్ లో ఒక ప్రముఖ ఫైవ్ స్టార్ హోటల్ నందు జరిగిన కార్యక్రమంలో చౌహన్ బ్రిటిష్ పార్లమెంట్ నందు 17 సంవత్సరాలు ఎంపీగా సేవలు అందించిన వీరేంద్ర శర్మ వరిధర్ శ్రీరామ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో స్విట్జర్లాండ్ కు చెందిన ప్రముఖులు విలియం జెజ్లర్ పూనమ్ జెజ్లర్, నేపాల్ కు చెందిన ప్రముఖులు నవాల్ సాగర్ పాల్గొన్నారు.

# విధులకు హాజరుకండి - లక్ష్యసాధనలో సహకరించండి

**– 12వ తేదీన జరుపుతాలు పెట్టిన సమ్మెలో పాల్గొనవద్దు**
**– కొత్తగూడెం మీడియా జీఎం షాలెం రాజు**



కొత్తగూడెం సింగరేణి,సూర్య ( మేజర్ న్యూస్ )– ఈ నెల 12వ తేదీన జరుప తలపెట్టిన దేశ వ్యాప్తసమ్మెకు సింగరేణిలో పనిచేస్తున్న పర్మినెంట్ కార్మికులతో పాటు కాంట్రాక్ట్ కార్మికులు కూడా దూరంగా ఉండాలని, సమ్మెలో పాల్గొన రాదని కొత్తగూడెం జనరల్ మేనేజర్ ఎం షాలెం రాజు పేర్కొన్నారు. మంగళవారం జిఎం కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం ఏరియాలో పనిచేస్తున్న సింగరేణి, కాంట్రాక్ట్ ఉద్యోగులకు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు సమ్మెలో పాల్గొనవద్దని పిలుపునిచ్చారు. కొన్ని జాతీయ కార్మిక సంఘాలు వివిధ డిమాండ్లతో ఈనెల 12వ తేదీన దేశవ్యాప్త సమ్మె కు పిలుపునిస్తూ, అందులో భాగంగా సింగరేణిలో కూడా ఒకరోజు సమ్మెకు పిలుపినిచ్చిన నేపధ్యములో గమనించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సమ్మె డిమాండ్లలో అత్యధికం సింగరేణి కార్మికులకు మాత్రమే సంబంధించినవి కావు, సింగరేణి యాజమాన్యం తీర్చగలనవి కూడా కావని స్పష్టం చేశారు. సింగరేణి సంస్థ పరిధిలోని సమస్యలు ఏమైనా ఉంటే చర్చల ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అటువంటప్పుడు మన కార్మికులు ఈ సమ్మెలో పాల్గొనవలసిన అవసరం లేదని వివరించారు. వివిధ కారణాల వలన ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, ఓవర్ బర్డెన్ తొలగింపులో కొంత వెనకబడి ఉన్నామన్నారు. ఈ ఫిబ్రవరి, మార్చి నెలలు ఈ ఆర్థిక సంవత్సరం చివరి దశ నెలలు, ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను చేరుకొనుటకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పేర్కొన్నారు. తద్వారానే నిర్దేశించిన లక్ష్యాలను చేరుకుంటామని అన్నారు. వర్షకాలంలో వర్షాల ప్రభావం వల్ల ఓపెన్ కాస్ట్ మైన్ లలో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలిగిన విషయం మీకు తెలిసిందేన్నారు. ఈ సమయంలో లక్ష్యసాధనకు ప్రతిరోజు సాధించే ఉత్పత్తి ఎంతో తోడ్పడుతుందని వివరించారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరగడానికి బొగ్గు అవసరం కాబట్టి మన ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించుటలో కృషి చేస్తూ ఒకరోజు సమ్మెలో పాల్గొనకుండా విధులకు హాజరు కావాలని తెలియజేసారు.

## మంత్రి తుమ్మలను కలిసిన లారీ, టిప్పర్ల యజమానులు



దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నివాసం లో ఆయనను సత్తుపల్లి లారీ టిప్పర్ల యజమానులు మంగళవారం కలిశారు ఈ సందర్భంగా లారీ టిప్పర్ల విషయంలో ఎదురవుతున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం సంబంధిత అధికారులతో సమస్యను చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు సమస్యల పరిష్కారానికి మంత్రి తుమ్మలను కలిసిన వారిలో రావి నాగేశ్వరరావు, కొండపల్లి రమేష్ రెడ్డి లు ఉన్నారు..

# హిందూ-ముస్లింలు భుజం భుజం కలపండి

**–కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీలో ఉన్న ప్రతి ముస్లిం ను గెలిపించండి**
**–తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్ సాహెబ్**

కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)– ప్రజా సేవ చేయాలని మీ ముందుకు వచ్చిన ముస్లింలను ప్రజలు గుర్తించి ఓట్లు అయ్యారని తెలంగాణ ముస్లిం ఐక్య సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్ సాహెబ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో వివిధ రాజకీయ పార్టీలు ముస్లిములకు ప్రాథమిక కల్పిస్తూ వారి సర్దుబాటు మేరకు టికెట్లు ఇవ్వటం శుభ పరిణామం అని అన్నారు.భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ముస్లింలు హిందువులతో కలిసి భుజం భుజం కలిపి,బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా కీలక పాత్ర పోషించారు.1857 సిపాయిల తిరుగుబాటు నుండి క్విట్ ఇండియా ఉద్యమం వరకు సాగిన పోరాటంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్,ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ వంటి నాయకులు,ఉలేమాలు మరియు మహిళలు ప్రాణ త్యాగాలు చేశారని ఆనాటి నేతల స్ఫూర్తితో హిందూ ముస్లిం ఒక్కటే అని భావించి ముస్లింలు నేడు ఎన్నికల బరిలో నిలిచారని తెలిపారు.ఫిబ్రవరి 11న జరిగే కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో వివిధ పార్టీల మద్దతుతో ఎన్నికల్లో పోటీ చేసిన ముస్లిం అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# మున్సిపల్ ఎన్నికలు సాఫీగా, ప్రశాంతంగా జరిగేందుకు పోలీసు శాఖ భారీ బందోబస్తు





ఖమ్మం (సూర్య బ్యూరో):
ఈ నెల 11వ తేదీన జరగనున్న కల్లూరు మున్సిపల్ ఎన్నికలు సాఫీగా, ప్రశాంతంగా జరిగేందుకు పోలీసు శాఖ భారీ బందోబస్తు చేబట్టిందని అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం అన్నారు. ఈ ఎన్నికల బందోబస్త్ విధులకు హాజరువుతున్న పోలీస్ సిబ్బంది ఎన్నికల బందోబస్త్ నిర్వహణపై దిశానిర్దేశం చేశారన్నారు. ఎన్నికల్లో అప్పగించిన బాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఎక్కడా అక్రమాలు జరగకుండా చూడాలని, ఓటర్ల నుంచి, ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని ఆదేశించారు. నిబంధనల ప్రకారం పోలీసులు ఎన్నికల విధులను కఠినంగా నిర్వహించాలని, ఎక్కడా ఇబ్బం దులు తలెత్తకుండా జాగ్రత్త్గా వుండాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా ఏవరు కూడ ఓటర్లను ప్రభావితం చేయకుండా చూడాలని, ఎక్కడా మద్యం పంపిణీ జరగకుండా చూడాలని అన్నారు. పోలింగ్ తరువాత బ్యాలెట్ పత్రాలను



కౌంటింగ్ కేంద్రాలకు తరలించే క్రమంలో కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని, ఈ నెల 13వ తేదీన కౌంటింగ్ వుండడంతో అప్పటి వరకు బందోబస్తు వుండాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. అనంతరం కల్లూరు లోని పలు పోలింగ్ కేంద్రాలను అడిషనల్ డీసీపీ సందర్శించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ విజయబాబు, ఏసీపీ సాంబరాజు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ సీనియర్ నాయకురాలు గండ్లూరి నర్సు బాయమ్మకు ఘనంగా నివాళులర్పించిన

**-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి. సుదర్శన్ రావు**

ఖమ్మం సూర్య టౌన్ న్యూస్
అమరజీవి గండ్లూరి కిషన్ రావు సతీమణి వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు బాణాపురం మాజీ సర్పంచ్ కామ్రేడ్ గండ్లూరి నర్సు బాయమ్మ పార్థివ దేహాన్ని, మంగళవారం ఖమ్మం లోని వారి స్వగృహం మామిళ్ల గూడెంలోని ఇంటి కి వెళ్లి సందర్శించి నివాళు లర్పించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి సుదర్శనరావు, ఖమ్మం తాలూకా కమ్యూనిస్టు యోధుడు వీర తెలంగాణ రైతాంగ పోరాటయోధుడు కామ్రేడ్ గండ్లూరి కిషన్ రావు బాణాపురం ఏరియాలో పేద ప్రజల పక్షాన కూలి రేట్లు పెంపుదల కోసం కుండ కొలతల్లో తేడాకు వ్యతిరేకంగా పోరాడినటువంటి నాయకుడు ప్రజల పక్షాన రైతుల పక్షాన నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్నటువంటి నాయకుడిగా భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడిన నాయకుడిగా ఖమ్మం తాలూకాలో కమ్యూనిస్టు నాయకుడిగా గుర్తింపు పొందిన కామ్రేడ్



గండ్లూరి కిషన్ రావు భూస్వాములు అత్యంత దారుణంగా సర్పంచ్ గా ఉన్న సమయంలోనే చంపి వేయడం జరిగింది. ఆ తర్వాత సర్పంచిగా కామ్రేడ్ గండ్లూరి నర్సుబాయమ్మ తన భర్త ఏ ప్రజల కోసం అయితే పోరాడిండు ఆ ప్రజల పక్షాన పని చేస్తూ ఆయన ఆశయాన్ని ముందుకు తీసుకుపోవటంలో ముందు భాగాన నిలిచారు అగ్రకులంలో పుట్టినప్పటికీ పేదల పక్షాన పని చేసినటువంటి వ్యక్తి గండ్లూరి నర్సుబాయమ్మ ఆమెకు సిపిఎం రాష్ట్ర కమిటీ తరపున వారి మృతికి సంతాపం ప్రకటిస్తూ, వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ నివాళులర్పించారు. ఆయన తో పాటు నివాళులర్పించిన వారిలో సిపిఎం 2 టౌన్ నాయకులు ఎస్ కే ఫకీర్ సాబ్ , సిహెచ్ వీరభద్రం, షఫీ, సుభాష్,, తదితరులు ఘనంగా నివాళులర్పించారు

# వైరా డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్

ఖమ్మం (సూర్య బ్యూరో):
వైరా మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వైరా డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లొకేషన్స్ గుర్తించి ఆయా కేంద్రాలలో సీసీ కెమెరా ద్వారా నిరంతర పర్యవేక్షిస్తామని తెలిపారు. ప్రలోభాలకు గురి చేసే వారిపై నిఘా పెట్టాలని అన్నారు. ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును స్వాధీనం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం వైరా పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రౌడీషీటర్లు, హిస్టరీ దృష్టి పెట్టాలని అన్నారు. గ్రామాలలో క్షేత్రస్థాయిలో అవగాహన ఉండాలని సెక్టర్ పోలీస్ ఆఫీసర్లకు సూచించారు. నిఘా వ్యవస్థను బలోపేతం చేసేందుకు సీసీటీవీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలలో అవగాహన పెంపొందించాలన్నారు.





# 16 నుండి పెన్షనర్ల రిలే నిరాహార దీక్షలు

**-జాతీయ సార్వత్రిక సమ్మెకు మద్దతు**

**-ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య**




ఖమ్మం సూర్య టౌన్ న్యూస్
2024 మార్చి నుండి ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్ల బకాయిలు సత్వరం చెల్లించాలనే డిమాండ్ తో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జిపిఏటి) ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈనెల 16 నుండి రిలేనిరాహారదీక్షలు చేస్తున్నట్లు జిల్లా శాఖ అధ్యక్షులు పరిశపుల్లయ్య తెలిపారు .మంగళవారం నాడు కృషిభవన్ లొ జరిగిన ఎస్జిపిఏటి జిల్లా ఆఫీస్ బేరర్స్ మరియు ముఖ్యకార్యకర్తల సమావేశానికి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య అధ్యక్షత వహించి మాట్లాడారు. ఈనెల 12 జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయ సార్వత్రిక సమ్మెకు సంఘం మద్దతు ఇస్తున్నామని జిల్లా అధ్యక్షులు తెలిపారు. పెన్షను బకాయిలు తీసుకోకుండా నే పలువురు పెన్షనర్లు తనువు చాలించారని, అయినా పెన్షనర్ల సమస్యల పట్ల ప్రభుత్వ వైఖరిలో మార్పురాకపోవటం శోచనీయమని, గత్యంతరం లేని పరిస్థితుల్లో పెన్షనర్లు ఉద్యమ బాట పడుతున్నారని జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య తెలిపారు. రెండు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు హెల్త్ కార్డులకోసం ఎదురు చూస్తున్నారని, లక్షలాదిమంది ఉద్యోగ, పెన్షనర్లు ఎదురు చూస్తున్న పిఆర్సి గడువు తీరినా ప్రభుత్వం స్పందించటం లేదని, డిఏ బకాయిల చెల్లింపులు సంవత్సరాల తరబడి సాగతీయడంవల్ల పెన్షనర్ల వేదన చెప్పనలవికాదని, ఇప్పటికైనా పెన్షనర్ల డిఏ బకాయిలు నగదుపూర్వకంగా ఒకేవిడతలో చెల్లించాలని ఎస్జిపిఏటి కోరుతున్నదని జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య తెలిపారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు పెదమళ్ళసత్యనారాయణ, కొలికొండ శరత్ బాబు, శ్యాంసుందర్, మహిళా కార్యదర్శులు బోజెడ్లకృష్ణకుమారి, తాడిఅంజలి, బెల్లం రాధాకృష్ణ మూర్తి, ప్రసాదరావు, కనపర్తినాగప్రసాద్, వీరభద్రరావు, చీదిరాల వెంకటేశ్వర్లు, వై రామకృష్ణ, వెంకట్రామనర్సయ్య, రామారావు, ఏవిసాగర్, యంఉషారాణి, హమీద్, జయరాం తదితరులు పాల్గొన్నారు.

# దయాకర్ రెడ్డి జన్మదినం సందర్భంగా అనాథ ఆశ్రమంలో బియ్యం,పండ్లు పంపిణీ



ఖమ్మం (సూర్య బ్యూరో);
రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ ఆత్మీయ వ్యక్తి యూనియన్ పరంగా ఎప్పుడు ఏ సమస్య వచ్చినా అన్న దృష్టికి తీసుకెళ్తే పనిచేసే గొప్ప మనసున్న వ్యక్తి తుంబురు దయాకర్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ తరపు నుంచి ప్రెసిడెంట్ కిషన్ ఆధ్వర్యంలో పలు అనాథ ఆశ్రమంలో బియ్యం దుప్పట్లో పండ్లు బిర్యానీ ప్యాకెట్లు పంచటం జరిగినది .ఈ కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ సలహాదారులు నరేంద్ర మరో సలహాదారులు వెంపటి వెంకటేశ్వర్లు వైస్ ప్రెసిడెంట్ పాషా,రో వైస్ ప్రెసిడెంట్ భద్రం మరో వైస్ ప్రెసిడెంట్ గిరి సెక్రటరీ జానీ ట్రెజరర్ సైదులు రామ్మూర్తి జాయింట్ సెక్రెటరీ నరసింహారావు గారు హనుమంతు ఈసీ మెంబర్స్ దిలీప్ వడ్లకొండ శీను శ్రీకాంత్ ,ఫయాజ్ , వెంకటేష్ ,అలిమ్, అంజి గ్రూప్ మిగతా సభ్యులు నవీన్ , అన్వర్ పాషా రమేష్ ,మూర్తి, తదితరులు పాల్గొన్నారు..



# ఫిబ్రవరి 12 న జరిగే సార్వత్రిక సమ్మెకు CPIM సంపూర్ణ మద్దతు



ఖమ్మం సూర్య టౌన్ న్యూస్
ఫిబ్రవరి 12న తేదీన జరుగుతున్న సార్వత్రిక సమ్మెకు సిపిఐ ఎం సంపూర్ణంగా మద్దతు తెలుపుతుందని సిపిఎం ఖమ్మం జిల్లా కార్య దర్శి నున్నా నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. సిపిఎం పార్టీ సభ్యులు, సానుభూతి పరులు, నాయకులు, కార్యకర్తలు అందరూ సమ్మె విజయవంతం కావటానికి క్రియాశీలకంగా సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమ్మెలో దేశం లోని 25 కోట్ల మందికి పైగా సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికులు, ఉద్యోగులు పాల్గొం టున్నారని ఆయన తెలిపారు. రైతులు, కూలీలు చిరు వ్యాపారులు, సమస్త శ్రామిక లోకం మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ సమ్మె కార్మికుల జీతభత్యాల కోసం కాదని, దేశం కోసం, దేశ భవిష్యత్తు కోసం అన్నారు. కేంద్రంలోని ఆర్ఎస్ఎస్ ప్రయోజిత, మతోన్మాద బీజేపీ ప్రభుత్వం సకల సంపదలను కార్పొరేట్లకు దోచి పెడుతుంది. అమెరికా, ఐరోపా సామ్రాజ్యవాదులకు, దేశ ప్రయోజనాల ను తాకట్టు పెడుతుందని, మరోవైపున 4 లేబర్ కోడ్ లను పేరుతో 100 సంవత్సరాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కు లను రద్దు చేసింది. కార్మికుల గొంతు నొక్కి, వాళ్ళ చేతులకు సంకెళ్లు వేసి పెట్టుబడిదారులకు కట్టు బానిసలుగా మారుస్తుంది. ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి 25 కోట్ల మంది పేదల పొట్ట కొట్టింది. విద్యుత్ చట్టాన్ని సవరించి రైతులు, పేదల జీవితాలను ఆగం చేసింది. ఎల్ఐసిని ఇతర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకు దోచిపెడుతుంది. అమెరికాకు లొంగిపోయి, ట్రంప్ కు భయపడి, మన వ్యవసాయ రంగానికి ఉరితాడు పేనుతుంది. దేశానికి ద్రోహం చేస్తున్న మోడీ ప్రభుత్వంపై సమ్మెతో సమ్మెట దెబ్బ వేయాలని నున్నా పిలుగునిచ్చారు.

# సర్పంచ్ నిర్మల కుమారి దంపతుల దాతృత్వంతో వ్యక్తికి గుండె ఆపరేషన్

ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-
మండల పరిధిలోని జమలాపురం గ్రామానికి చెందిన గద్దల తిరుపతయ్యకు హార్ట్ కు సంబంధించిన సమస్య రావడంతో కేవీఆర్ గ్రానైట్స్ అధినేత తూ ళ్లూరు కోటేశ్వరరావు సర్పంచ్ తుళ్లూరు నిర్మల కుమారి దంపతులు సొంత ఖర్చులతో అతనికి హార్ట్ ఆపరేషన్ చేయించారు. గ్రామానికి చెందిన గద్దల తిరుపతయ్య వ్యవసాయ కూలీ పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తు న్నాడు.అతనికి గత నాలుగు రోజుల క్రితం ఒక్కసారిగా గుండె నొప్పి రావడంతో సర్పంచ్ నిర్మల కుమారి దంపతులను కలవగా వెంటనే వారు అతన్ని విజయవాడ ఎన్నారై హాస్పిటల్ కు పంపి గుండె ఆపరేషన్ చేయించడం జరిగింది. కోటేశ్వరరావు-నిర్మల కుమారి దంపతుల కుమార్తె డాక్టర్ రేష్మ-అల్లుడు డాక్టర్ సృసేన్ కుమార్ ల ఆధ్వర్యంలో తిరపతయ్య కు ఎన్నారై హాస్పటల్ లో మెరుగైన వైద్య సేవలు అందించారు.వారి సహ కారంతో తిరుపతయ్యకు వెంటనే హార్ట్ కు సంబంధించిన ఆపరేషన్ విజయవ



ంతంగా డాక్టర్లు నిర్వహించారు.తన కుటుంబ జీవన పరిస్థితులు తెలుసుకొని ఆపరేషన్ చేయించి తనకు పునర్జన్మ ప్రసాదించిన కోటేశ్వరరావు-నిర్మల కుమారి దంపతులకు,డాక్టర్ సృసే న్ కుమార్-రేష్మ దంపతులకు తిరుపతయ్య తన కుటుంబ సభ్యులతో మంగళవారం జమలాపురంలో సర్పంచ్ నిర్మల కుమారిని కలిసి ధన్యవా దాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చట్టు పార్వతి,ఎల్వి నారాయణరెడ్డి,బుసిపోగు ప్రభాకర్ రావు,కృష్ణారావు, తిరపతయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మండల గ్రామ పంచాయతీ పారిశుద్ధ కార్మికుల..సమ్మెనోటీస్



సింగరేణి సూర్య మేజర్ న్యూస్
సింగరేణిటకారేపల్లి ఫిబ్రవరి10ఉకార్మిక చట్టాల స్థానంలో లేబర్ కోడ్లు తెచ్చి శ్రామికుల శ్రమను దోచుకోవటానికి హక్కులు కల్పించటాన్ని నిరసిస్తూ,గ్రామపంచాయతీ వర్కర్లకు గ్రీన్ చానల్ ద్వారా జీతాలు ఇవ్వాలని,జీపీ సిబ్బందిని 2వ పీఆర్సీ పరిధిలోని తీసుకరావాలని,జీవో నెం51సవరించి పల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్తో ఈనెల 12న జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొంటున్నట్లు సింగరేణి మండల జీపీ కార్మికులు సోమవారం ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్కు సమ్మె నోటీస్ ఇచ్చారు.ఈ సందర్భంగా సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర మాట్లాడుతూ జీపీ కార్మికులకు ఉద్యోగ భద్రత,రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఈఎసఐ, పీఎఫ్ సౌకర్య కల్పించాలని డిమాండ్ చేశారు. జీపీ కార్మికులతో పాలకులు వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని కనీస వేతనం రూ.26 వేలు చేయాలన్నారు.పాలకుల చర్యలపై ప్రతిఘటనతో దారికొస్తారన్నారు.సమ్మెను జయప్రదం చేయాలని కోరారు .ఈకార్యక్రమంలో జీపీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి శాదరాసిపల్లి నాగేశ్వరరావు,ఉపాధ్యక్షులు బోళ్ల కొమరయ్య,సహాయ కార్యదర్శి ఆదెర్ల గౌతమ్, కోశాధికారి శ్రీను, నాయకులు ఆదెర్ల శ్రీను, తిరపయ్య,యాదగిరి తదితరులు పాల్గొన్నారు..

# మాజీ ఎంపీ శ్రీ రామ సహాయం సురేందర్ రెడ్డితో..

## - రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ.

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :
మంగళవారం రోజు ఉదయం ఖమ్మం లోని వారి నివాసంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక చేసిన కార్యక్రమాలను 200 పైగా వేసిన కమిటీల వివరాలను శ్రీ రామస హాయం సురేందర్ రెడ్డికి వీడియో రూపంలో చూపించడమైనది. కేవలం ఎనిమిది నెలల కాలంలో గ్రామ గ్రామాన రాజ్యాంగ పరిరక్షణ వేదిక కమిటీలు వేయడం అనేది చిన్న విషయం కాదని ఈ కమిటీలు త్వరితగతిన రాష్ట్ర వ్యాప్తంగా విస్తరింప చేయాలని వారి సహాయ సహకారాలు ఏమైనా కావాల్సి వస్తే తప్పకుండా అందిస్తానని శ్రీ రామ సహాయం సురేందర్ రెడ్డి కి తెలియజేయ డమైనది. స్వాతంత్రానంతరం ఈ రాష్ట్రంలో ఈ దేశంలో మతపరమైన భావజాలం ఉండేది కాదని



నాడు వ్యక్తుల మధ్య రెడ్డి వర్గం రావు వర్గం అని రెండే వర్గాలు ఉండేవని. నేడు కులాలకు మతాలకు విభజన రేఖలు గీయడం బాధాకరమని రాజ్యాంగ పరిరక్షణ వేదిక... చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని వరంగల్ మరిపెడ బంగ్లా పాలేరు నియోజకవర్గం కోదాడ ఖమ్మం నల్గొండ డోర్నకల్ రాజ్యాంగ పరిరక్షణ వేదిక కమిటీల వారి ఫోటోలను చూసి ఆ గ్రామాల కమిటీల వారిని చూసి చాలా సంతోషం వ్యక్తం చేయడం అయినది. ఈ సందర్భంగా రాజ్యాంగ పరిరక్షణ వేదిక తిరుమలా పాలెం నేలకొండపల్లి అధ్యక్షులు. సైదా సుభాని లతో మరియు బాల్య మిత్రులతో ఫోన్లో కూడా మాట్లాడి అభినందించడం అయినది.

# తెలంగాణపై కేంద్రం ఆర్థిక వివక్ష



- తెలంగాణకు నిధుల్లో కోత...
- ఇది ఫెడరలిజంపై దాడే...
- సొమ్ములు మావి... గొప్పలు మీవా.?
- ప్రతిసారి మేమిచ్చాం, మేము తెచ్చాం అని అంటున్నారు, అది తెలంగాణ ప్రజల సొమ్ము.
- తెలంగాణ కేంద్రానికి ఇచ్చేది 1,33,208 కోట్లు...
- కేంద్రం తిరిగి తెలంగాణకు ఇచ్చింది కేంద్ర పథకాలతో కలిపి కేవలం 51 వేల కోట్లు మాత్రమే.

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం (సూర్య బ్యూరో):
దేశానికి అధికంగా ఆదాయం సమకూర్చుతున్న దక్షిణాది రాష్ట్రాలు నేటి కేంద్ర ఆర్థిక విధానాల వల్ల అన్యాయానికి గురవుతున్నాయని, ఇది కేవలం ఆర్థిక వివక్షే కాదు... రాజకీయ ఉద్దేశంతో కూడిన వివక్ష అని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రంగా విమర్శించారు."వికసిత్ భారత్" అనే నినాదం ఇస్తూ దేశ అభివృద్ధి గురించి గొప్పలు చెప్పుకుంటున్న కేంద్ర ప్రభుత్వం, దక్షిణాది రాష్ట్రాల పట్ల ముఖ్యంగా తెలంగాణ విషయంలో స్పష్టమైన వివక్ష, నిర్లక్ష్యాన్ని కొనసాగిస్తోందని అన్నారు.

**దేశ ఆదాయానికి దక్షిణాది వెన్నెముక...**

2018--19 నుంచి 2022--23 వరకు ఐదేళ్ల కాలంలో దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం వసూలు చేసిన మొత్తం పన్నులు రూ.90.80 లక్షల కోట్లు అయితే, ఇందులో దక్షిణాది రాష్ట్రాల నుండే పావుభాగానికి పైగా రూ. 22.86 లక్షల కోట్లు వచ్చాయన్నారు. అయినప్పటికీ, ఈ స్థాయిలో ఆదాయం ఇచ్చిన దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం తిరిగి ఇచ్చిన నిధులు మాత్రం కేవలం 16.3 శాతం మాత్రమేనని గణాంకాలు చెబుతున్నాయి. ఇది ఆర్థిక సమాఖ్య స్ఫూర్తికి పూర్తి విరుద్ధం అని మంత్రి వ్యాఖ్యానించారు.పన్నులు చెల్లించిన ప్రతి రూపాయికి తిరిగి వచ్చే నిధులను పోల్చితే కేంద్రం పాటిస్తున్న ద్వంద్వ వైఖరి బయటపడుతుందని మంత్రి తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలకు రూపాయికి సగటున 30 పైసలు ఇస్తూ, ఇదే సమయంలో బీహార్, ఉత్తరప్రదేశ్ లాంటి ఉత్తరాది రాష్ట్రాలకు రూ.1కి రూ.4 చొప్పున ఇస్తున్నారని, ఇది ఆర్థిక అసమతుల్యతను పెంచడమే కాకుండా, ఉత్తర, దక్షిణాది రాష్ట్రాల మధ్య విభేదాలను సృష్టించే ప్రమాదకర ధోరణి అని హెచ్చరించారు."ఎక్కువ పన్నులు చెల్లించే రాష్ట్రాలను శిక్షించడం, తక్కువ వసూళ్లు చేసే రాష్ట్రాలను ప్రోత్సహించడం కేంద్ర విధానంగా మారింది" అని మంత్రి ఆరోపించారు. కేంద్రం చెప్పుకునే వికసిత్ భారత్ విధానం అంటే ఇదేనా అని మంత్రి ప్రశ్నించారు.

**తెలంగాణ గణాంకాలే సాక్ష్యం....**

డిసెంబర్ లో జరిగిన పార్లమెంట్ సమావేశాలలో అడిగిన ప్రశ్నకు సమాధానంగా 2024-25 లో తెలంగాణ రాష్ట్రం నుండి 1,33,208 కోట్ల పన్నులు వసూలు అయితే.. కేంద్రం నుండి రాష్ట్రానికి కేంద్ర పన్నుల రూపంలో 27,050 కోట్లు, కేంద్ర గ్రాంట్ల రూపంలో 7,913 కోట్లు, కేంద్ర ప్రాయోజిత పథకాల రూపంలో 16,762 కోట్లు మొత్తంగా 51,725 కోట్లు విడుదల చేసినట్టు పార్లమెంట్ సాక్షిగా కేంద్ర మంత్రి సమాధానం చెప్పారని ఈ సందర్భంగా మంత్రి వివరించారు. "పథకాల రూపంలో వచ్చిన నిధులను కూడా కలిపితేనే ఈ మొత్తం వస్తోంది. స్వేచ్ఛగా వినియోగించుకునే నిధులు మాత్రం మరింత తక్కువ" అని మంత్రి వివరించారు.

**జీఎస్టీతో మొదలైన దెబ్బ... గ్రాంట్ల కోతతో కొనసాగింపు...**

జీఎస్టీ సవరణల కారణంగా తెలంగాణ రాష్ట్రం ఇప్పటికే ఏడాదికి సుమారు రూ.8 వేల కోట్లు నష్టపోతోందని మంత్రి తెలిపారు. ఇక 15వ ఆర్థిక సంఘం సూచించిన రెవెన్యూ లోటు గ్రాంట్లను 16వ ఆర్థిక సంఘం పూర్తిగా పక్కన పెట్టడంతో రాష్ట్రాల ఆర్థిక స్వాతంత్ర్యం దెబ్బతిన్నదని విమర్శించారు. రంగాలవారీగా, రాష్ట్రాల ప్రత్యేక గ్రాంట్లకు కత్తెర పెట్టడం వల్ల తెలంగాణకు మరో రూ.5 వేల కోట్ల వరకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు.

**ఇది ఆర్థిక సమస్య కాదు... రాజకీయ నిర్ణయం...**

"ఇది కేవలం లెక్కల విషయం కాదు. ఇది కేంద్రంలో ఉన్న పాలకుల రాజకీయ ఆలోచనల ఫలితం. బలమైన రాష్ట్రాలను బలహీనపరచి, ఆర్థికంగా ఆధారపడేలా చేయాలనే ఉద్దేశమే కనిపిస్తోంది" అని తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. దక్షిణాది రాష్ట్రాలలో బిజెపి పార్టీ అస్తిత్వాన్ని నిలబెట్టుకోవాలనే ఉద్దేశ్యంతోనే దక్షిణాది రాష్ట్రాలకు ముఖ్యంగా తాము అధికారంలో లేని రాష్ట్రాలకు తక్కువ నిధులు విడుదల చేసి, వారి కుంచిత స్వభావాన్ని చూపెడుతున్నారని అన్నారు.

**ఫెడరల్ వ్యవస్థను కాపాడాల్సిన అవసరం...**

ఫెడరల్ వ్యవస్థలో రాష్ట్రాలు భాగస్వాములే కాని, కేంద్రం దయాధ ర్మాలపై ఆధారపడేవి కావని మంత్రి స్పష్టం చేశారు. దేశ సమగ్ర అభివృద్ధి సాధించాలన్న, కేంద్రం చెప్పుకుంటున్న వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవాలన్నా, అన్ని రాష్ట్రాలకు సమన్యాయం జరగాలని, ముఖ్యంగా ఆదాయం సమకూర్చే రాష్ట్రాలపై వివక్ష మానుకోవాలని ఈ సందర్భంగా కేంద్రాన్ని మంత్రి కోరారు."తెలంగాణ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహించే బిజెపి ఎంపీలు మరియు కేంద్ర మంత్రులు కూడా తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని పదేళ్లలో ఏనాడు ప్రశ్నించకపోగా, రాష్ట్రానికి అన్ని తెచ్చాం, ఇన్ని చేశాం, రాష్ట్ర ఖజానాకు కేంద్రమే పూర్తి నిధులు సమకూరుస్తుందనట్లు మాట్లడటం వారి పతనానికి నాంది. జాతీయ రహదారుల నిర్మాణాలను కూడా రాష్ట్రానికి విడుదల చేసే నిధుల ఖాతాలలో వేస్తున్న ఈ నాయకులు, వాటిని నిర్మించి మళ్లీ ప్రజల నుండే టోల్ చార్జీల రూపంలో వసూలు చేస్తున్న విషయాన్ని మరిచారా అని మంత్రి ప్రశ్నించారు. ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం రుణమాఫీ, రైతు భరోసా, పంట కొనుగోళ్లు, సాగునీటి ప్రాజెక్టులు, ఉచిత విద్యుత్ వంటి పథకాలతో భారీగా ఖర్చు చేస్తోందని, కానీ కేంద్రం నుంచి రావాల్సిన న్యాయమైన వాటా రాకపోవడం రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి అడ్డంకిగా మారుతోందని మంత్రి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఈ యూనియన్ బడ్జెట్ లో చేర్చాల్సిందిగా చేసిన ప్రతిపాదనలలో ఒక్కటి కూడా మంజూరు చేయలేదని, ఇప్పటికైనా తెలంగాణను రాజకీయంగా శిక్షించే బడ్జెట్లు ఇక మానుకోని, ఫెడరలిజాన్ని గౌరవించి, తెలంగాణకు న్యాయమైన వాటా ఇవ్వాలని, లేకపోతే "వికసిత్ భారత్" ఒక నినాదంగానే మిగిలిపోతుందని, నిజమైన అభివృద్ధి సాధ్యం కాదని మంత్రి స్పష్టం చేశారు. ఈ విషయంలో రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బిజెపి నాయకులు కూడా తెలంగాణకు రావాల్సిన న్యాయబద్ధమైన వాటాకోసం కేంద్రంతో పోరాడటానికి మాతో కలిసి రావాలని మంత్రి కోరారు.

# ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేశాం

-జిల్లాలో 66 కేంద్రాలు...35,188 మంది విద్యార్థులు
-విజయవంతంగా ముగిసిన ప్రాక్టికల్స్ పరీక్షలు
-జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి కె.రవిబాబు

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

ఈ నెల 25 నుంచి జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి(డీఐఈవో) కె.రవిబాబు తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో జరుగుతున్న ప్రాక్టికల్స్ పరీక్షలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.విద్యార్థుల ప్రయోగ పరీక్షలను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన విలేకర్ల సమావే శంలో ఆయన మాట్లాడుతూ...జిల్లా లో ఇంటర్ పరీక్షలను విజయవ ంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ఈ నెల 25 నుంచి మార్చి 18 వరకు జిల్లాలో ఇంటర్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మొత్తం 66 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 35,188 మంది విద్యార్థులు పరీక్ష లు రాయనున్నట్లు తెలిపారు. అందులో మొదటి సంవత్సరం 17,467, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 17,721 మంది ఉన్నట్లు పేర్కొన్నారు. పరీక్ష పత్రాలను 17 పోలీస్టేషన్లో భద్రపరచనున్నట్లు తెలిపారు. ఎస్కార్ట్ మధ్య పరీక్ష కేంద్రాలకు ప్రశ్నాపత్రాలు తరలించే ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ప్రతి కేంద్రంలో సీసీ కెమెరాల నడుమ పరీక్షలు జరుగుతాయని అన్నారు. 550 మంది ఇన్విజిలేటర్లు ని నియమించినట్లు తెలిపారు. పరీక్ష సమయంలో 144 సెక్షన్ అమలు



చేస్తున్నట్లు తెలిపారు. పరీక్ష ముగిసే వరకు జిరాక్స్ కేంద్రాలు తీస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హాల్ టికెట్లను విద్యార్థులు ఆన్లైన్లో డౌన్లోడ్ చేసుకో వచ్చు అన్నారు. మాస్ కాపీ ఇన్ కు పాల్పడ కుండా తగిన చర్యలు చేపడుతు న్నట్లు తెలి పారు. జంబ్లింగ్ విధా నంలో పరీక్షల్లో నిర్వహి ంచినట్లు తెలిపారు. ప్రాక్టికల్స్ బుధవా రంతో పూర్తి కానున్నట్లు తెలిపారు. జిల్లా అంతట ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవ ంతంగా ముగిసినట్లు తెలిపారు.ఈ విలేకరుల సమా వేశంలో నేలకొండపల్లి కాలేజీ ప్రిన్సిపాల్ ఎల్ వెంకటేశ్వర్లు ఉన్నారు.

## కాంగ్రెస్ పథకాలు ప్రజల్లోకి తీసుకొని వెళ్ళండి

-మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి
-జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):



కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లి మున్సిపాలిటీ ఎలక్షన్ లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహచర మంత్రి వర్గ సభ్యులు శాసనసభ సభ్యుల సహకారంతో అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సు కోరుతూ ప్రజాసలన గావిస్తూ మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఇండస్ట్రియల్ పార్కుల్లో స్థలాల కేటాయింపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ వంటి కార్యక్రమాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి తీసుకున్న నిర్ణయాలు అని అన్నారు. భారీ వరదల నివారణకు రిటైనింగ్ వాల్, వాకింగ్ ట్రాక్, చిల్డ్రన్స్ పార్క్, అండర్ గ్రౌండ్ విద్యుత్ వ్యవస్థ వంటి పనులతో భవిష్యత్తుకు పునాదులు వేస్తున్నామన్నారు. అభివృద్ధి కొనసాగాలని ఆకాంక్షిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.శ్రేణులు అందరు కలిసి కట్టుగా ఉండి విజయం వైపు పయనించాలని, పార్టీ,నాయకులు కార్యకర్తలు పార్టీ లైన్ దాటవద్దని రాబోయే రోజుల్లో పార్టీ అనేక నామినేటెడ్ పదవులు అనేకం కట్టబెట్ట డానికి అధినాయకత్వం తయారుగా ఉన్నదని , పార్టీ లైన్ దాటితే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు.

## జమలాపురంలో విద్యుత్ సమస్యలపై ప్రజాబాట

ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్ :-




మండల పరిధిలోని జమలాపురం గ్రామంలో మంగళవారం గ్రామ విద్యుత్ సమస్యలపై ఏఈ అనూష సర్పంచ్ నిర్మల కుమారి ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కారం కొరకు సర్పంచ్ నిర్మలాకుమారి అధ్యక్షతన విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈ అనూష మాట్లాడుతూ గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్యలను తమ సిబ్బంది గుర్తించి వెంటనే మరమ్మత్తులు చేయుటకు గ్రామపంచాయతీ సిబ్బంది అవసరాలను తమ దృష్టికి తేవాలన్నారు.గ్రామంలో విద్యుత్తు లైన్ల లో ఉన్న సమస్యలు,మిడిల్ పోల్స్, విద్యుత్ ట్రాన్సారాలు, నూతన స్తంభాల ఏర్పాటు తదితర అవసరాలపై సర్పంచ్ నిర్మల కుమారి విద్యుత్ సిబ్బంది దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చట్టు పార్వతి, లైన్మెన్ అనంత్, గ్రామస్తులు చొప్పవరపు శ్రీనివాసరావు, వెంకటరామిరెడ్డి, లాజర్,బుజ్జి బాబు, గోపాల్,కృష్ణారావు,ప్రసాద్, ఆజప్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యానికే ప్రాణవాయువు ఓటు

-పవిత్రమైన ఓటును అపవిత్రం చేయకండి
-రాష్ట్రములో మునిసిపల్ ఎన్నికల వేళ ఓటర్లకు ఆర్.పి.వి ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ పిలుపు

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :



బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేతృత్వంలో భారత దేశంలో ఓటు హక్కు 1950 జనవరి 26న అమలులోకి వచ్చిందని అదే రోజు భారత రాజ్యాంగం అధికారికంగా అమల్లోకి రావడంతో, దేశ పౌరులకు ఓటు హక్కు లభించిందని. భారత ప్రజలకు అందించిన ఓటు హక్కు ఒక శక్తివంతమైన ప్రజాస్వామ్య ఆయుధమని గుర్తుచేశారు. ఆ ఆయుధాన్ని నిర్లక్ష్యంగా కాకుండా, చైతన్యంతో వినియోగించినప్పుడే రాజ్యాంగ ఆత్మ నిలుస్తుందన్నారు.రాష్ట్రములో రేపు జరుగనున్న మునిసిపల్ ఎన్నికల నేపథ్యములోప్రతి ఒక్కరి ఓటు తో ప్రజాస్వామ్య పునర్ నిర్మాణానికి పునాది వేయాలనీ రాజ్యాంగ పరిరక్షణ వేదిక శ్రేణులకు...సయ్యద్ సాదిక్ అలీ ప్రత్యేక పిలుపు, గ్రామాలు, వార్డులు, కాలనీల్లో ప్రజలకు ఓటు విలువపై అవగాహన కల్పించాలని సూచించారు. సరైన అభ్యర్థి ఎంపికలో ప్రజలకు మార్గనిర్దేశం చేయడం సమాజపట్ల ఉన్న బాధ్యతగా భావించాలని పేర్కొన్నారు.ప్రతి ఓటరు తన ఓటును సద్వినియోగం చేయడం ద్వారా రాబోయే తరాలకు ప్రజాస్వామ్య విలువలు వారసత్వ ంగా అందుతాయని ఆయన తెలిపారు. ఓటు ద్వారా ఏర్పడే పాలన ప్రజల జీవి తాలపై దీర్ఘకాల ప్రభావం చూపుతుందన్న విషయాన్ని గుర్తుంచు కోవాలని అన్నారు.పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా ఆలోచించి రాజ్యాంగబద్ధమైన నిర్ణయం తీసుకోవాలని ఆయన సూచించారు. భావోద్వేగాలు, ప్రలో భాలు కాకుండా ప్రజాస్వామ్య విలువలే మార్గదర్శ కంగా ఉండాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఓటును మద్యానికి, మాంసానికి లేదా తాత్కాలిక లాభాలకు అమ్ముకోవద్దని సయ్యద్ సాదిక్ అలీ గట్టిగా హెచ్చరిం చారు. ఓటు అమ్మకం ప్రజాస్వామ్యానికి ద్రోహమని, చైతన్యంతో వేసిన ఒక్క ఓటే సమాజ దిశను మార్చగల శక్తిగా మారుతుందని ఆయన అన్నారు.

## ఈ నెల ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపు..

-వామపక్ష పార్టీల ప్రజాసంఘాల నాయకుల పిలుపు..

సింగరేణి సూర్య మేజర్ న్యూస్




సింగరేణిటకారేపల్లి ఫిబ్రవరి 10ఈభారతదేశ ఐక్య కమ్యూనిస్టుల తిరుగుబాటు మొదలై.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ముచ్చబండలు పట్టించే రోజులు దగ్గరలో ఉన్నాయని కార్మిక కర్షక కార్మిక కర్షక మైత్రితో కేంద్ర ప్రభుత్వ కార్మిక,రైతు, వ్యవసాయ కార్మిక సమస్త ప్రజల సమస్యలపై,హక్కులపై దాడిని ఖండిస్తూ.. ఈనెల ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని వామపక్ష ప్రజాసంఘాల నాయకులు పిలుపుని చ్చారు.మంగళవారం స్థానిక భాగం రామ నరసయ్య భవనంలో సార్వత్రిక సమ్మె జయప్రదం చేయడానికి వామపక్ష ప్రజాసంఘాల నాయకుల జాయింట్ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు సింగరేణి మండల కన్వీనర్ కే నరేంద్ర,వై ప్రకాష్ అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి ,టియుసిఐ ధరావత్ సక్రు డివిజన్ నాయకులు, అఖిల భారత ఐక్య రైతు సంఘం తేజ నాయక్,ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ తెలంగాణ రాష్ట్ర నాయకులు భుఖ్య శివ నాయక్ లు మాట్లాడుతూ..29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్ బిల్లులుగా తీసుకురావడం,గ్రామీణ ప్రాంతంలో ఉపాధి కల్పించే మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చి తీసుకువచ్చిన జి రామ్ జీ బిల్లు,నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతులు సంవత్సరం నరపాటు పోరాట ఫలితంగా క్షమాపణలు చెప్పి కనీసం మద్దతు ధర చట్టం తీసుకొస్తానని హామీ ఇచ్చి ఇంతవరకు అమలు జరపని పరిస్థితికి వ్యతిరేకంగా కార్మికులు కర్షకులు దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12వ తారీకున కోట్లాదిమంది పాల్గొంటున్న క్రమంలో సింగరేణి మండలంలో ఉన్న అన్ని రంగాల కార్మికులు, రైతులు,వ్యవసాయ కూలిలు ఫిబ్రవరి12న ఒక్కరోజు సమ్మె చేసి కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా అత్యంత ఐక్యతతో సమ్మె నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు.ఏప్రిల్ ఒకటి నుంచి నాలుగు లేబర్ కోడ్ అమలు జరుగుతున్నందున వాటిని నిలిపివేయాలని గతంలో కార్మికులకు రక్షణగా ఉన్న29 చట్టాలను ఈ బడ్జెట్ సమావేశాల్లోనే పునరుద్ధరించి కార్మికుల హక్కులను,చట్టాలను కాపాడాలని,జి రామ్ జి బిల్లును రద్దుచేసి పాత ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని,రైతుల పంటలకు కనీస మద్దతు ధర చట్టం చేయాలని వారి డిమాండ్ చేశారు ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెను అత్యంత ఐక్యతతో జయప్రదం చేయాలని కార్మిక కర్షకులకు పిలుపునిచ్చారు.